Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 150 పేజీలు 8 వెల : 5 మంగళవారం 09 డిసెంబర్ 2025






## ఇండిగో సంక్షోభం వెనక కుట్ర కోణం ఉందా ?

కొనసాగుతున్న ఇండిగో సంక్షోభం

దేశవ్యాప్తంగా వందలాది విమానాల రద్దు

విమానాశ్రయాల్లో ప్రయాణికుల పడిగాపులు




- 2లో

## తెలంగాణ రైజింగ్ అన్‌స్టాపబుల్

- రాష్ట్ర ఎదుగుదలలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి
- కొత్త రాష్ట్రం అయినా అభివృద్ధిలో దూకుడు
- 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ మా లక్ష్యం
- దేశ జీడీపీలో తెలంగాణ వాటా 10శాతం ఉండాలనేది ఆశయం
- గాంధీ, అంబేద్కర్ సిద్ధాంతాలే తెలంగాణ అభివృద్ధి మార్గదర్శకాలు
- క్యూర్, ప్యూర్, రేర్ అనే మూడు జోన్ల అభివృద్ధి మోడల్ అమలు
- అభివృద్ధి ప్రయాణంలో గ్లోబల్ ఇన్వెస్టర్లు కీలక భాగస్వాములు
- ఎట్టుబడులకు తెలంగాణ అన్ని విధాలుగా అనుకూలం
- తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్' ప్రారంభోత్సవంలో సిఎం రేవంత్ రెడ్డి

అభివృద్ధికి పారిశ్రామికవేత్తలు, ఆర్థికవేత్తల సూచనలను ఆహ్వానిస్తున్నామన్నారు. దేశ స్వాతంత్ర్యం అనంతరం మన నాయకులు కొత్త రాజ్యాంగాన్ని రూపొందించడం ద్వారా భవిష్యత్తుకు రోడ్ మ్యాప్ వేశారని వివరించారు. అలాగే తాము సైతం తెలంగాణ భవిష్యత్తు కోసం రోడ్ మ్యాప్ రూపొందించాలనుకున్నామన్నారు.తెలంగాణ ప్రజలు దశాబ్దాలుగా ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడారని గుర్తు చేశారు. రానున్న పదేళ్లలో తెలంగాణను దేశంలోనే అత్యంత అభివృద్ధి చెందిన రాష్ట్రంగా, ప్రపంచంలోనే ఉన్నత రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి ప్రయత్నిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు.



## ఐదేళ్ల జగన్ పాలనలో సర్వనాశనం

వ్యవస్థలను దెబ్బతీసిన వైకాపా పాలన

కొన్ని కంపెనీలు రాష్ట్రాన్ని వీడాయి

ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ పూర్తిగా దెబ్బతింది

ఒక్కో రంగాన్ని గాడిన పెడుతూ వస్తున్నాం

ఆర్థిక నివేదికను విడుదల చేసిన సిఎం చంద్రబాబు

**అమరావతి:** వైకాపా ఐదేళ్ల పాలనలోఅభివృద్ధి ఆగిపోవడమే గాకుండా ఎపి బ్రాండ్ పూర్తిగా దెబ్బతిందని, ఆదాయం తగ్గిపోయిందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. అన్ని రంగాలు పూర్తిగా ధ్వసం అయ్యాయని, వ్యవస్థలు దెబ్బతిన్నాయని అన్నారు. వైకాపా పాలన దెబ్బకు ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ దెబ్బతిన్నది. ఆ పార్టీ చేసిన దారుణాల వల్ల కొన్ని కంపెనీలు రాష్ట్రం నుంచి వెళ్లిపోయాయి. ఇప్పుడు అన్ని వ్యవస్థలను చక్కదిద్దుతూ అభివృద్ధి కొనసాగిస్తున్నాం అని వివరించారు. విధ్వంసమైన ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థను మళ్లీ గాడిలో పెడుతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. సోమవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. టీడీపీ అనేక విజయాలను చవిచూసిందని.. కానీ 2024 విజయం.. నమ్మకం, విశ్వాసం మీద వచ్చిందని తెలిపారు. సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేశామన్నారు. పరీక్ష రాసినప్పుడు పిల్లలు ఎంత టెన్షన్‌గా ఉంటారో తాము అంతే టెన్షన్‌గా ఉంటామని చెప్పుకొచ్చారు. జీఎస్డీపీ విషయంలో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటున్నామని తెలిపారు. ఈ రాష్ట్రాన్ని తిరిగి నిలబెట్టగలు గుతారా? అనే అనుమానాలు ప్రజల్లో ఉన్నాయని.. అయితే ప్రస్తుత పరిస్థితి చూసి పారిపోమని ప్రజలకు హామీ ఇచ్చినట్లు తెలిపారు.ప్రస్తుతం ఓ వైపు రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తూ.. ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం కేంద్ర పథకాల్లో అవకతవకలకు పాల్పడిందని, కేంద్ర నిధులను ఇతర పథకాలకు మళ్లించిందని అన్నారు. పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టుల కోసం గతంలో రూ.9వేల కోట్లు ఖర్చు చేశారు. ఇప్పుడు విద్యుత్ ఛార్జీలు పెంచకుండానే విద్యుత్ రంగాన్ని సమర్థంగా నిలబెడుతున్నాం అని అన్నారు. వచ్చే ఏడాది కూడా విద్యుత్ రంగంలో సమర్థత పెంచుకుంటాం. సాగు నీటి పంట గుంటలు తవ్వడంతోపాటు, చెక్ డ్యామ్‌లు కట్టాం. ఇంగ్లీష్ మీడియం పేరుతో విద్యా వ్యవస్థలో కూడా గతంలో డ్రామాలు చేశారు. విద్యా వ్యవస్థలోని బిల్లులు అన్నీ పెండింగ్‌లో పెట్టారు. వైకాపా ప్రభుత్వం 85 లక్షల టన్నుల చెత్తను వారసత్వంగా ఇచ్చి వెళ్లిందని చంద్రబాబు దుయ్యబట్టారు.ప్రతి త్రైమాసిక, ఆర్థిక ఏడాది రాష్ట్ర స్థూల ఉత్పత్తి పర్యవేక్షిస్తున్నాం. ప్రజల కోసం ఎంత కష్టమైనా సరే బాధ్యత తీసుకొని అభివృద్ధి చేస్తాం. ఆస్తులు, భవిష్యత్ ఆదాయాన్ని తాకట్టు పెట్టి గతంలో అప్పులు తెచ్చారు. మూలధన వ్యయం చేయకపోవడంతో గతంలో ప్రాజెక్టులు ముందుకెళ్లలేదు. కూటమి అధికారంలోకి వచ్చాకే స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రాజెక్టులపై మూలధన వ్యయం పెంచి ప్రాజెక్టులు చేపట్టాం. వాట్సప్ గవర్నెన్స్ ద్వారా ప్రజల చేతుల్లోకి పాలన తీసుకెళ్లాం. వైకాపా హయాంలో పీపీఏల రద్దుతో విద్యుత్ వాడకుండానే రూ.9 వేల కోట్లు వ్యయం చేశారు. కక్షపూరిత రాజకీయాలతో గత పాలకు ప్రజాధనాన్ని వృథా చేశారు. 2014-19 మధ్య 13.5 శాతంగా వృద్ధిరేటు ఉండేది. 2019-24 మధ్య కాలంలో అది 10.32 శాతానికి పడిపోయింది. విద్యా వ్యవస్థను గాడిలో పెట్టేందుకు సంస్కరణలు తెచ్చాం. పల్లె పండుగ ద్వారా గ్రామాల్లో మౌలిక సౌకర్యాలు కల్పిస్తున్నాం అని చంద్రబాబు తెలిపారు. నాడు సూపర్ సిక్స్ తీసుకువచ్చామని... అయితే అభివృద్ధికి నిధులు లేవన్నారు. క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ బాగా తగ్గి అభివృద్ధి లేకుండా పోయిందని వెల్లడించారు. తరువాత అన్ని వ్యవస్థలను గాడిన పెట్టామన్నారు. క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్‌ను బాగా పెంచామని.. సుపరిపాలనకు టెక్నాలజీని అభివృద్ధి చేశామని అన్నారు. ఆగిపోయిన స్కీంలు అన్నింటినీ తిరిగి ప్రారంభించామని ముఖ్యమంత్రి చెప్పారు. సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమపాళ్లలో చేపట్టామన్నారు. 18 నెలలుగా ప్రతి గంట, ప్రతి క్షణం కష్టపడ్డామన్నారు. 93 స్కీంలను మరలా రివైవ్ చేసినట్లు తెలిపారు. రూ.9000 కోట్ల సోలార్ విండ్ రెన్యూవబుల్ ఎనర్జీ కింద నాటి ప్రభుత్వం డబ్బులు పెంచేసిందని విమర్శించారు. కరెంటు ఛార్జీలు పెంచకుండా వ్యవస్థను నిలబెట్టామన్నారు. కరెంటు ఛార్జీలు ఈ ఏడాది కూడా పెంచమని... వచ్చే ఏడాది పెంచుకుంటామని సీఎం వెల్లడించారు. రాష్ట్రంలో చాలా చోట్ల గ్రౌండ్ వాటర్ పెంచగలిగామన్నారు. ఏపీ బ్రాండ్ రాష్ట్రంలో పూర్తిగా దెబ్బతిన్నదని.. పరిశ్రమలను వెళ్లగొట్టారని మండిపడ్డారు. విద్యా వ్యవస్థలో ఆంగ్ల మీడియం అని చెప్పి డ్రాపవుట్లను పెంచారన్నారు. ఆలిండియా లెవల్‌లో టాప్ ÷వ్ ఉన్న ఎడ్యుకేషన్ సిస్టంను టాప్ త్రీ లేదా వన్‌కు తీసుకువస్తామని స్పష్టం చేశారు.



- 2లో

## వందేమాతరంపై ఇప్పుడే ఎందుకు చర్చ?

ఎందుకంటే..బెంగాల్ ఎన్నికలు మాత్రమే

అలాగే సమస్యల నుంచి దృష్టి మళ్లించడం కూడా

నెహ్రూ విజన్‌తోనే నేటి సాంకేతకి ప్రగతి సాగింది

లోక్‌సభలో వందేమాతరంపై ప్రియాంక ప్రసంగం



- 2లో

## ఆమ్రపాలికి హైకోర్టులో చుక్కెదురు

క్యాట్ ఉత్తర్వులపై హైకోర్టు స్టే



- 2లో

## మాతృభూమి ఔన్నత్యాన్ని చాటేలా వందేమాతరం

వేదకాలం నుంచి మాతను కొలవడం ఆదర్శం

అదే స్ఫూర్తితో వందేమాతర గీతం రచన

దేశ స్వాతంత్ర్యానికి వందేమాతరం ప్రేరణ

ఈ గీతమే జనప్రవాహాన్ని కదలించింది

బ్రిటిష్ వారితో పోరాటంలో ముందు నిలిచింది

కానీ..నెహ్రూ ఈ గీతాన్ని అవమానించాడు

జిన్నా ఉద్యమానికి తలొగ్గిన నెహ్రూ

వందేమాత్రం 150 ఏళ్ల ప్రస్థానంపై లోక్‌సభలో మోడీ ప్రసంగం

**బంకిం దా కాదు...బంకిం బాబు**

**ప్రధానికి సర్ధిచెప్పిన సౌగత్ రాయ్**

ఇకనుంచి బంకిం బాబు అనే సంబోధిస్తానని వెల్లడించారు. తన పొరబాటును సరిచేసినందుకు సౌగత్‌రాయ్‌కు ధన్యవాదాలు చెబుతూ.. నేను మిమ్మల్ని దాదా అని సంబోధించవచ్చా..? లేదా దానిపై కూడా ఏమైనా అభ్యంతరాలున్నాయా..? అని సరదాగా ప్రశ్నించారు.

## రేవంత్ రెడ్డి బిల్డప్ బాబాయ్

అబద్దాలే ఆయన శ్వాసగా పాలన

రేవంత్‌ది ప్రైవేట్ లిమిటెడ్ పాలన

రెండేళ్లుగా దోపిడీ తప్ప పారదర్శకత ఏదీ

రెండేళ్ల పాలనపై బిఆర్‌ఎస్ నేత హరీష్ రావు విమర్శలు



- 2లో

## గంగవరం పోర్టు వద్ద ఉద్రిక్తత


మత్స్యకారుల ఆందోళనతో చర్చలకు పిలుపు



విశాఖపట్టణం: గంగవరం పోర్టు గేటు వద్ద నిర్వాసిత మత్స్యకారులు ఆందోళనకు దిగడంతో పోర్టు యాజమాన్యం దిగివచ్చింది. వారిని చర్చలకు పిలిచారు. వన్ టైమ్ సెటిల్‌మెంట్ కింద తమకు ఒక్కొక్కరికి చెల్లించాల్సిన రూ.2 లక్షల బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ నిర్వాసిత మత్స్యకార సంఘం ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా చేపట్టారు. ఇది ఉద్రిక్తతకు దారి తీసింది. గేట్లను తోసుకుంటూ లోపలికి వెళ్తున్న కార్మికులను పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో ఇరువర్గాల మధ్య తోపులాట జరిగింది. గంగవరం పోర్టులోని 499 మంది కార్మికులకు ఒక్కొక్కరికి వన్ టైమ్ సెటిల్‌మెంట్ కింద రూ.2 లక్షలు ఇచ్చేందుకు ఏడాది క్రితం యాజమాన్యం ఒప్పందం చేసుకుంది. వీటి చెల్లింపుల్లో ఆలస్యం చేస్తున్నారని, పన్నుల రూపంలో డబ్బులు అయిపోయాయని అధికారులు సాకులు చెబుతున్నారని ఆరోపిస్తూ కార్మికులు కొద్ది రోజులుగా ఆందోళన చేస్తున్నారు. ఈక్రమంలో సోమవారం

కార్మికులంతా మూకుమ్మడిగా గేటు వద్దకు వచ్చారు. దీంతో యాజమాన్యం స్పందించి కార్మిక నాయకులను చర్చలకు పిలిచింది. వివిధ అంశాలపై వారితో అధికారులు చర్చిస్తున్నారు.

## 18 నెలల్లో ఏపీలో ఏ ఒక్క రంగంలో అభివృద్ధి లేదు: బొత్స



కోనసీమ: విద్యా, వైద్యం అనేవి ప్రభుత్వ ఆధీనంలోనే నడవాలని.. దురదృష్ట శాత్తు కూటమి ప్రభుత్వంలో ఆ పరిస్థితి పూర్తిగా మారిపోయిందని వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ అన్నారు. మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ అంశంతో పాటు పలు సమస్యలపై సోమవారం ఆయన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేటలో మీడియాతో మాట్లాడారు .ప్రభుత్వం మెడికల్ కళాశాల ప్రైవేట్పురం చేయాలన్న నిర్ణయం వ్యతిరేకిస్తూ కోటి సంతకాలు కార్యక్రమాన్ని చేపట్టాం. ఈనెల 10వ తేదీన సేకరించిన సంతకాలను ఆయన జిల్లాల కేంద్ర కార్యాలయాలకు తరలిస్తాం.

# వందేమాతరంపై ఇప్పుడే ఎందుకు చర్చ?

న్యూఢిల్లీ:దేశానికి స్వాతంత్యం÷-ర వచ్చి 79 ఏళ్లు అవుతున్నదని, ఇప్పుడు వందేమాతరంపై చర్చ దేనికని కాంగ్రెస్ పార్టీ వాయనాడ్ ఎంపీ ప్రియాంకాగాంధీ ప్రశ్నించారు. వందేమాతరం గేయానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా కేంద్రం లోక్‌సభ లో ఈ గేయంపై చర్చ చేపట్టింది. ఈ చర్చలో పాల్గొన్న ప్రియాంకాగాంధీ ప్రభుత్వాన్ని పైవిధంగా ప్రశ్నించారు.కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు వందేమాతరంపై చర్చ చేపట్టడానికి రెండే రెండు కారణాలు ఉన్నాయని ప్రియాంకాగాంధీ చెప్పారు. అందులో మొదటిది వచ్చే ఏడాది జరగనున్న బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు కాగా, రెండోది దేశ ప్రజల దృష్టిని భవిష్యత్తు వైపు మళ్లకుండా గతంపైనే నిలిపి ఉంచడం కోసమని ఆమె వ్యాఖ్యానించారు. ప్రధాని మోదీ మంచి ప్రసంగం చేశారు కానీ, నిజాలు చెప్పడంలో ఆయన బలహీనంగా కనిపించారని

అన్నారు. అంతేగాక 'మీరు ఎన్నికల కోసం పనిచేస్తుంటే మేం దేశ ప్రజల కోసం పనిచేస్తున్నాం' అని బీజేపీని ఉద్దేశించి ప్రియాంకాగాంధీ అన్నారు. మేం ఎన్ని ఎన్నికలు ఓడిపోయామనేది విషయం కాదని, మేం ప్రజల కోసం మీతో, మీ సిద్ధాంతాలతో పోరాడుతూనే ఉంటామని చెప్పారు. దేశం కోసం మా పోరాటం కొనసాగుతుందని, మా పోరాటాన్ని మీరు అడ్డుకోలేరని వ్యాఖ్యానించారు. భారతదేశంలోని ప్రతి అణువులో వందేమాతరం ఉందని, మరి దాని గురించి చర్చించాల్సిన అవసరం ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. పశ్చిమ బెంగాల్‌లో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల కారణంగా కేంద్ర ప్రభుత్వం వందేమాతరం గురించి చర్చిస్తోందని ఆమె ఆరోపించారు. వాస్తవానికి వందేమాతరం ప్రస్తావన వచ్చినప్పుడు, మనకు చరిత్ర గుర్తుకు వస్తుందని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఒకప్పటి ప్రధానిగా కనిపించడం లేదు. ఆయన మంచి ప్రసంగాలు చేస్తారు, కానీ వాస్తవాలను అర్థం చేసుకోరు. మోడీ ప్రజలకు వాస్తవాలను అందించే విధానం ఆయన నైపుణ్యానికి నిదర్శనం. కానీ నేను ప్రజా ప్రతినిధిని ? కళాకారుడిని కాదు' అని ప్రియాంక గాంధీ అన్నారు. వందేమాతరం గురించి ప్రస్తావించినప్పుడు, మనకు మొత్తం చరిత్ర గుర్తుకు వస్తుందని, అది స్వాతంత్య పోరాట చరిత్ర, స్వేచ్ఛ కోసం పోరాటం, నైతికత, బ్రిటిష్ సామ్రాజ్య పతనం గుర్తుకు వస్తుందన్నారు. వందేమాతరం భారతదేశ ప్రజలను రాజకీయ, నైతిక ఆకాంక్షతో అనుసంధా నించిందని అన్నారు. వందేమాతరం నిద్రపోతున్న భారతదేశాన్ని మేల్కొలిపిందని, దానిపై ఈ రోజు చర్చ వింతగా అనిపిస్తుందని చెప్పారు. ఇంతకీ ఈ రోజు ఈ చర్చ అవసరం ఏమిటి, దీని ఉద్దేశ్యం ఏమిటి? అని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం భవిష్యత్తు వైపు చూడాలని అనుకోకుండా, మనల్ని గతంలోకి లాగడమే లక్ష్యంగా పెట్టుకున్నారని విమర్శించారు. నిజం ఏమిటంటే నేడు ఉన్న ప్రధాన మంత్రి మోడీ ఒకప్పటి ప్రధానిగా లేరని, ప్రస్తుత ఆయన విధానాలు దేశాన్ని బలహీనపరుస్తున్నాయని అన్నారు. నేడు దేశ ప్రజలు సంతోషంగా లేరని, ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. నిత్యం ప్రజలు అనేక సమస్యలతో పోరాడుతున్నారని, ప్రభుత్వం వాటికి పరిష్కారాలను కనుగొనడం లేదని అన్నారు. కొందరి కారణంగా దేశానికి హాని జరుగుతోందని అన్నారు. అందుకే ఈ రోజు వందేమాతరం గురించి చర్చిస్తున్నామని, వాస్తవానికి దేశంలోని ప్రతి అణువులో వందేమాతరం సజీవంగా ఉందని, దాని గురించి చర్చించకూడదని స్పష్టం చేశారు. ప్రజాసమస్యలపై ఒత్తిడి తేకుండా దేశం దృష్టిని మళ్లించాలని ఈ ప్రభుత్వం వందేమాతరం పై చర్చ పెట్టి కోరుకుంటోందని ప్రియాంక గాంధీ అన్నారు. వందేమాతరం స్వభావాన్ని ప్రశ్నించడం దానికి సంబంధించి నిర్ణయాలు తీసుకున్న గొప్ప వ్యక్తులను అవమానించడమే ఈ చర్చ ఉద్దేశమని విమర్శించారు. నెహ్రూ ఇస్రోను సృష్టించకపోతే, మీరు ఈరోజు చంద్రుడిని చేరుకునేవారు కాదు. ఆయన గెయిల్, బిహెచ్ఇఎల్, సెయిల్‌లను సృష్టించకపోతే భారతదేశం ఎలా ఉండేది? పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఈ దేశం కోసమే జీవించారని ప్రియాంక గాంధీ స్పష్టం చేశారు.

# మాతృభూమి ఔన్నత్యాన్ని చాటేలా వందేమాతరం

న్యూఢిల్లీ: దేశ స్వాతంత్ర్యానికి వదేమాతర గీతం ప్రేరణ అని ప్రధాని మోడీ అన్నారు. కోట్లాది మంది భారతీయులు ఈ గీతానికి ఉత్తేజితులై స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొన్నారని అన్నారు. ఇది దేశానికి ప్రేరణ ఇచ్చిన గీతమని, స్వాంతంత్ర్య సముపార్జనకు నాందిగా మారిందని అన్నారు. లోక్‌సభలో వందేమాతర గీతం 150వ వార్షికోత్సవంపై జరిగిన చర్చలో ప్రధాని మోడీ పాల్గొన్నారు. ఈ చర్చ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ.. బకించంద్ర ఛటోపాధ్యాయ రాసిన వందేమాతర గీతం బెంగాల్‌లో బాగా ప్రాచుర్యం అయినట్లు మహాత్మాగాంధీ దక్షిణాఫ్రికా వార పత్రిక 'ఇండియన్ ఒపినియన్'లో డిఎంబర్ 2, 1905న రాశారు. బెంగాల్ స్వదేశీ ఉద్యమ సమయంలో బకించంద్ర రాసిన పాటను పాడటానికి లక్షలాది మంది ప్రజలు గుమిగూడి భారీ ర్యాలీలు నిర్వహించారు. ఈ పాట ఎంతగా ప్రాచుర్యం పొందింది అంటే.. ఈ గీతమే మన జాతీయ గీతంగా మారింది. ఈ పాట భావాలు గొప్పవి. ఇది ఇతర దేశాల పాటల కంటే తియ్యగా ఉంటుంది. దేశభక్తిని మేల్కొల్పడం దీని ఏకైక లక్ష్యం. ఇది భారతదేశాన్ని తల్లిగా చూస్తుంది' అని అన్నారు. రుగ్వేదంలోని శ్లోకాన్ని, రామాయణంలో రాముడు పలికిన వాక్యాలను ఈ సందర్భంగా ప్రధాని మోడీ తన ప్రసంగంలో ప్రస్తావించారు. దేశమంటే మన మాతృభూమిగా కొలవడం అనాదిగా వస్తోందని, వందేమితర గీతానికి ఇవే ప్రేరణలని అన్నారు. లోక్‌సభలో వందేమాతరంపై జరుగుతున్న ప్రత్యేక చర్చ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కాంగ్రెస్ పార్టీపై, భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ గతంలో జాతీయ గీతాన్ని 'తుక్డే తుక్డే' చేసినట్టు ఆరోపించారు. అలాగే, వందేమాతరంతో ముస్లింలను రెచ్చగొట్టే విధంగా ఉందని నెహ్రూ పేర్కొన్నాడని చెప్పారు. సభలో 'షేమ్ షేమ్' నినాదాలు వినిపించినప్పటికీ, మోడీ వ్యాఖ్యానిస్తూ.. గత శతాబ్దంలో కొన్ని శక్తులు జాతీయ గీతానికి సర్వనాశనం చేశాయని పేర్కొన్నారు. ఆ చరిత్రను వచ్చే తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత మనదేనని ప్రధాని మోడీ అన్నారు. 1937లో మహమ్మద్ అలీ జిన్నా నేతృత్వంలోని ముస్లిం లీగ్ వందేమాతరానికి వ్యతిరేకంగా ఉద్యమం ప్రారంభించిందని ప్రధాని మోడీ గుర్తు చేశారు. అయితే, కాంగ్రెస్, నెహ్రూలు ఆ పోరాటాన్ని ఎదిరించ కుండా, వందేమాతరం పై విచారణకు ఆదేశాలు జారీ చేశారని విమర్శించారు. జిన్నా ఆందోళన తరువాత సుభాష్ చంద్ర బోస్‌కు నెహ్రూ రాసిన లేఖలో- వందేమాతరం మొత్తం చదివిన తరువాత అది ముస్లింలను రెచ్చగొట్టేలా ఉందని భావిస్తున్నానని ఆయన వెల్లడించారు. అలాగే, అత్యవసర పరిస్థితి కాలాన్ని గుర్తు చేసుకుంటూ.. వందేమాతరం 50 సంవత్సరాలు పూర్తయ్యే సమయానికి దేశం మొత్తం బ్రిటిష్ వారి పాలనలో ఉండగా.. 100 ఏళ్లు పూర్తి అయ్యే సమయానికి దేశంలో అత్యవసర పరిస్థితి దేశాన్ని

కబలించిందన్నారు. స్వాతంత్య్ర సమరయోధులను జైలులో పెట్టిన ఆ కాలం భారత చరిత్రలో బ్లాక్ డేస్ గుర్తించబడిందని నరేంద్ర మోడీ వ్యాఖ్యానించారు. అయితే, వందేమాతరం 150 ఏళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఆ గీతానికి గౌరవం తిరిగి తీసుకురావాల్సిన సమయం ఇదేనని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పేర్కొన్నారు. 1875లో బంకిమ్ చంద్ర చట్టోపాధ్యాయ రచించిన ఈ గీతం భారత స్వాతంత్య్ర ఉద్యమానికి ఊపిరిగా నిలిచిందని ప్రశంసించారు. వందేమాతరం 150 ఏళ్లు పూర్తి చేసుకున్న నేపథ్యంలో పార్లమెంట్ ఉభయ సభల్లో 10 గంటల ప్రత్యేక చర్చను ఏర్పాటు చేసింది.

# తెలంగాణ రైజింగ్ అన్‌స్టాపబుల్

హైదరాబాద్: తెలంగాణ రైజింగ్ అన్‌స్టాపబుల్ అంటూ రాష్ట్ర ఎదుగుదలలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. కొత్త రాష్ట్రమైన తెలంగాణ అభివృద్ధిలో దూసుకుపోతోందని అన్నారు. 2047కు సరికొత్త లక్ష్యాలు నిర్దేశించుకొని ముందుకు సాగుతున్నామన్నారు. 2047 నాటికి తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఎదగాలనేదే తమ ఆశయమన్నారు. ఫ్యూచర్ సిటీలో నిర్వహిస్తున్న ' తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్' ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. పారిశ్రామికవేత్తలు, ఆర్థికవేత్తల నుంచి ఆలోచనలు, అభిప్రాయాలు ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం కూడా 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఎకానమిని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. దేశ జీడీపీలో తెలంగాణ వాటా 10శాతం ఉండాలనేది తమ ఆశయమన్నారు. లక్ష్యం పెద్దది అయినప్పటికీ కష్టపడి సాధిస్తామనే నమ్మకం మాకుంది. అందరి సహకారంతో మా లక్ష్యాన్ని అందుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి తన ప్రసంగంలో తెలంగాణ భవిష్యత్ విజన్‌ను స్పష్టంగా వివరించారు. దేశ భవిష్యత్ కోసం రాజ్యాంగ సభ ఏర్పాటు చేసి భారత రాజ్యాంగ నిర్మాతల దృష్టిని గౌరవించడం చారిత్రక నిర్ణయమని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సిద్ధాంతాలే తెలంగాణ అభివృద్ధి మార్గదర్శకాలని ఆయన అన్నారు. విడిపోయిన తర్వాత ప్రజా పోరాటంతో సాధించిన ప్రత్యేక రాష్ట్రం తెలంగాణ 2014లో సోనియా గాంధీ, డాక్టర్ మన్మోహన్ సింగ్ నాయకత్వంలో భారత పటంలో చోటు చేసుకుందని గుర్తు చేశారు. గత దశాబ్దంలో రాష్ట్రం అత్యధిక అభివృద్ధి లక్ష్యాలతో ముందుకు సాగిందన్నారు. రాష్ట్ర భవిష్యత్ ప్రణాళికల కోసం నిపుణుల కమిటీ ఏర్పాటుతో 'తెలంగాణ రైజింగ్ 2047 విజన్'ను సిద్ధం చేసినట్లు సీఎం వెల్లడించారు. ఈ డాక్యుమెంట్ ప్రజల ఆశలు, ఆకాంక్షలను ప్రతిబింబించేలా రూపొందించబడిందని, నీతి ఆయోగ్, నిపుణుల సూచనలు ప్రధాన పాత్ర పోషించాయని చెప్పారు. 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్లు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ ఎదగడం ముఖ్య లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం దేశ జనాభాలో 2.9 శాతమే ఉన్నా.. దేశ జిడిపిలో 5 శాతం వాటా సాధించిన తెలంగాణ 2047 నాటికి దాన్ని 10 శాతానికి పెంచాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. రాష్ట్ర అభివృద్ధి కోసం మొదటిసారి క్యూర్, ప్యూర్, రేర్ అనే మూడు జోన్ల అభివృద్ధి మోడల్‌ను అమలు చేస్తున్నామన్నారు. చైనా గ్వాంగ్‌డాంగ్ మోడల్‌ను ఆదర్శంగా తీసుకొని.. జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా, సింగపూర్ వంటి దేశాల పోటీ స్థాయికి తెలంగాణను తీసుకెళ్లే ప్రణాళిక ఉందని ఆయన తెలిపారు. తెలంగాణ అభివృద్ధి ప్రయాణంలో గ్లోబల్ ఇన్వెస్టర్లు కీలక భాగస్వాములని.. వారికి ఈ సందర్భంగా ఆహ్వానం పలుకుతున్నట్లు సీఎం అన్నారు. కష్టం అయితే వెంటనే చేయండి.. అసాధ్యమైతే డెడ్‌లైన్ పెంచుతాం అని సందేశం ఇచ్చారు. ఏ రాష్ట్రం చేయని విధంగా రాష్ట్రాన్ని 3 జోన్లుగా విభజించాం. వాటిని సేవ, తయారీ, వ్యవసాయ రంగాలకు కేటాయించాం. క్యూర్, ప్యూర్, రేర్ జోన్లుగా పిలుచుకుంటున్నాం. ఈ విజన్ డాక్యుమెంట్ రూపకల్పనలో సహకరించిన వారందరికి ఈ

సందర్భంగా సీఎం రేవంత్ ధన్యవాదాలు తెలిపారు. అభివృద్ధికి పారిశ్రామికవేత్తలు, ఆర్థికవేత్తల సూచనలను ఆహ్వానిస్తున్నామన్నారు. దేశ స్వాతంత్యం అనంతరం మన నాయకులు కొత్త రాజ్యాంగాన్ని రూపొందించడం ద్వారా భవిష్యత్తుకు రోడ్ మ్యాప్ వేశారని వివరించారు. అలాగే తాము సైతం తెలంగాణ భవిష్యత్తు కోసం రోడ్ మ్యాప్



రూపొందించాలనుకున్నామన్నారు.తెలంగాణ ప్రజలు దశాబ్దాలుగా ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడారని గుర్తు చేశారు. రానున్న పదేళ్లలో తెలంగాణను దేశంలోనే అత్యంత అభివృద్ధి చెందిన రాష్ట్రంగా, ప్రపంచంలోనే ఉన్నత రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి ప్రయత్నిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. దేశానికి స్వాతంత్రం సిద్ధించి.. 2047లో వంద సంవత్సరాలు పూర్తి చేసుకుంటుందని.. నాటికి మనం ఏం సాధించామో చెప్పాలని నిపుణులను కోరినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఆ సమయంలోనే తెలంగాణ రైజింగ్-2047 దార్శనికతకు బీజం పడిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. మనమేదైనా గొప్పగా చేయాలని భావించినప్పుడు తెలంగాణ సంస్కృతిలో ముందుగా దేవుళ్ల ఆశీర్వాదం తీసుకుంటాం? ప్రజల మద్దతు కోరుతామన్నారు. భవిష్యత్తు కోసం మన కలలు నెరవేర్చుకోవడానికి ప్రజల ఆలోచనలు, అంచనాలు తెలుసుకున్నామన్నారు. అందుకు అధికారులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం, ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్, నీతి ఆయోగ్ నిపుణుల సహాయం తీసుకున్నామన్నారు.ఈ గ్లోబల్ సమ్మిట్‌కు అన్ని రంగాలకు చెందిన ప్రతినిధులు రావడం మన అదృష్టంగా భావిస్తున్నామన్నారు. వ్యాపారవేత్తలు, కార్పొరేట్ దిగ్గజాలు, విధాన నిర్ణేతలు, దౌత్యవేత్తలు, ప్రభుత్వ అధికారులతోపాటు వివిధ రంగాలకు చెందిన నిపుణులకు సీఎం రేవంత్ ధన్యవాదాలు చెప్పారు. ఈ సమ్మిట్‌లో మీ సూచనలు, సలహాలు, అభిప్రాయాలను స్వీకరించడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు.

తెలంగాణలో అపారమైన అవకాశాలు ఉన్నాయని వివరించారు. మంచి సానుకూల వాతావరణం కూడా ఉందన్నారు. 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఉన్న రాష్ట్రాన్ని.. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని తాము సంకల్పించామని చెప్పారు. దేశంలో తెలంగాణ దాదాపు 2.9శాతం జనాభా కలిగి ఉందని గుర్తు చేశారు. దేశ జీడీపీలో తెలంగాణ నుంచి దాదాపు 5శాతం వాటాను అందిస్తున్నామని స్పష్టం చేశారు. 2047 నాటికి భారత దేశ జీడీపీలో 10 శాతం వాటాను తెలంగాణ నుంచి అందించాలన్నది తమ లక్ష్యమని ధీమా వ్యక్తం చేశారు. సేవారంగం, తయారీ రంగం, వ్యవసాయ రంగం.. ఇలా తెలంగాణను మూడు భాగాలుగా విభజించి.. ప్రాంతాల వారీగా అభివృద్ధి లక్ష్యాలను నిర్ధేశిరచు కున్నామని వివరించారు. ఇలా లక్ష్యాన్ని నిర్దేశించుకున్న రాష్ట్రాల్లో తెలంగాణ దేశంలోనే మొట్టమొదటిదని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. అందుకోసం కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ, పెరి అర్బన్ రీజియన్ ఎకానమీ, రూరల్ అగ్రికల్చర్ రీజియన్ ఎకానమీ మోడల్స్ నిర్దేశించామని చెప్పారు. ఈ సందర్భంగా చైనాలోని గ్వాంగ్-డాంగ్ ప్రావిన్స్ సాధించిన అభివృద్ధి గురించి సీఎం రేవంత్ రెడ్డి ప్రస్తావించారు. చైనాలోనే ఈ ప్రావిన్స్ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ అని తెలిపారు. 20 ఏళ్లలో వారు ప్రపంచంలోనే అత్యధిక పెట్టుబడులతోపాటు వృద్ధి రేటు సాధించారని వివరించారు. తెలంగాణలో సైతం తాము అదే నమూనాను అనుసరించాలని భావిస్తున్నామని చెప్పారు. చైనా, జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా, సింగపూర్ దేశాల నుంచి తామేంతో ప్రేరణ పొందామన్నారు. ప్రస్తుతం ఆయా దేశాలతో తాము పోటీ పడాలనుకుంటున్నామని తెలిపారు. ఈ విజన్ కష్టంగా అనిపించవచ్చు.. కానీ ఆ విజన్‌ను సాధించగలమని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ విషయంలో తమ టీమ్‌కు తాను చెప్పేదొక్కటేనన్నారు. కష్టంగా ఉంటే..వెంటనే చేపడుదాం. అసాధ్యం అని అనుకుంటే.. వారికి కొంత గడువు ఇస్తానని పేర్కొన్నారు. ఇవాళ తాను నిన్నటి కంటే

ఎక్కువ విశ్వాసంతో, నమ్మకంతో ఉన్నానన్నారు. నిన్నటిది ఒక కల, ఒక ప్రణాళిక? ఇవాళ మీరందరూ తమతో చేరారని.. ఈ ప్రయాణంలో భాగస్వాములుగా ఉండాలని ఆశిస్తున్నామన్నారు. మీ అందరి మద్దతుతో తెలంగాణ రైజింగ్ లక్ష్యాలన్నింటినీ సాధించగలమని బలంగా విశ్వసిస్తున్నానన్నారు. ఈ తెలంగాణ రైజింగ్ నిరంతర పక్రియ..అంటూ సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిస్తూ.. తన ప్రసంగాన్ని ముగించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగం అనంతరం ఈ సమ్మిట్ ప్రారంభ వేడుకలు ముగిశాయి. ఆనంతరం వివిధ రంగాలపై సదస్సులు ప్రారంభమైనాయి. సెమీకండక్టర్ రంగంపై చర్చలో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. విద్యా రంగంలో గ్లోబల్ సెంటర్‌గా తెలంగాణ చర్చ గోష్టిలో మంత్రి దామోదర రాజనర్సింహ పాల్గొన్నారు.

# ఆమ్రపాలికి హైకోర్టులో చుక్కెదురు

**క్యాట్ ఉత్తర్వులపై హైకోర్టు స్టే**

హైదరాబాద్: ఏఎస్ అధికారి ఆమ్రపాలికి తెలంగాణ హైకోర్టులో చుక్కెదురైంది. ఆమ్రపాలిని తెలంగాణకు కేటాయిస్తూ క్యాట్ ఇచ్చిన ఆదేశాలపై స్టే విధించింది. క్యాట్ ఇచ్చిన ఉత్తర్వులను నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని ఆమ్రపాలికి సూచించింది. తదుపరి విచారణను ఆరు వారాలకు వాయిదా వేసింది. ఆమ్రపాలిని ఏపీకి కేటాయిస్తూ గత ఏడాది అక్టోబర్‌లో కేంద్ర సిబ్బంది, శిక్షణ వ్యవహారాల శాఖ డీవోపీటీ ఉత్తర్వులు ఇచ్చింది. వాటిని ఆమె క్యాట్‌లో సవాలు చేశారు. దీంతో ఆమ్రపాలిని తిరిగి తెలంగాణకు కేటాయిస్తూ క్యాట్ ఆదేశాలిచ్చింది. ఈ క్రమంలో క్యాట్ ఉత్తర్వులను డీవోపీటీ మళ్లీ హైకోర్టులో అప్పీలు

చేసింది. ఆమ్రపాలికి స్వాపింగ్ వర్తించదని డీవోపీటీ వాదించింది. హరికిరణ్ రిజర్వ్ కేటగిరీ కాబట్టి ఆయనతో ఆమ్రపాలికి స్వాపింగ్ వర్తించదని వివరించింది. ఈ క్రమంలో క్యాట్ ఇచ్చిన ఉత్తర్వులను నిలిపివేస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

# వందేమాతరంపై బిజెపి వారు మాట్లాడడమా?

**చర్చలో సమాజ్‌వాది ఎంపి అఖిలిలేశ్ యాదవ్**

న్యూఢిల్లీ: నాడు భారత స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొనని వాళ్లు ఇప్పుడు వందేమాతరం గురించి, ఆ గీతం విలువల గురించి మాట్లాడుతున్నారని సమాజ్‌వాది పార్టీ ఎంపి అఖిలేష్ యాదవ్ విమర్శించారు. లోక్‌సభలో వందేమాతరంపై చర్చలో పాల్గొన్న అఖిలేష్.. అధికార బీజేపీ నేతలను ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేశారు. వందేమాతరం జాతీయ గేయమని, ఆ గేయాన్ని ఒకరి

నమ్మకాలను ఇతరులపై రుద్దే సాధనంగా వినియోగించడం కరెక్టు కాదని అఖిలేష్ యాదవ్ వ్యాఖ్యానించారు. వందేమాతరం గీతానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా లోక్‌సభలో చర్చ చేపట్టారు. వందేమాతర గీతం స్ఫూర్తిని ప్రతిఒక్కరూ అనుసరించాలని, స్వాతంత్ర్య పోరాటం సందర్భంగా ఈ గీతం ప్రజలను ఒక్కటి చేసిందని అన్నారు. అయితే ఇవాళ కొన్ని విచ్ఛిన్నకర శక్తులు దేశాన్ని విచ్ఛిన్నం చేయడం కోసం వందేమాతరం గీతాన్ని వాడుకుంటున్నాయని బీజేపీపై విమర్శలు చేశారు. వాళ్లు నాడు బ్రిటిష్ పాలకులు పాటించిన 'విభజించు.. పాలించు' పాలసీనే అనుసరిస్తున్నారని ఆరోపించారు.

# దుర్గామాతపై చరణాలు తొలగించిన నెహ్రూ


**వందేమాతరం చర్చ సందర్భంగా కంగనా రనౌత్ వ్యాఖ్య**

న్యూఢిల్లీ: స్వాతంత్య్ర సంగ్రామాన్ని నడిపించిన వందేమాతరం గేయానికి ఎట్టకేలకు గుర్తింపు వచ్చిందని, ఆ గేయం జాతికి గర్వకారణం అని, కానీ ఆ గేయంలో ఉన్న దుర్గామాత చరణాలను కాంగ్రెస్ పార్టీ తొలగించిందని బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ అన్నారు. లోక్‌సభలో వందేమాతరం గేయం గురించి చర్చ జరిగింది. ఆ చర్చలో ప్రధాని మోదీ మాట్లాడుతూ వందేమాతరం గీతాన్ని కాంగ్రెస్ ముక్కలు చేసినట్లు ఆరోపించారు. ఆ అంశం గురించి ఎంపీ కంగనా రనౌత్ స్పందించారు. పార్లమెంట్ ఆవరణలో రిపోర్టర్లతో ఆమె మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సంగ్రామాన్ని నడిపించిన గీతానికి ఇప్పుడు క్రెడిట్ దక్కడం గర్వకారణం అన్నారు. ఆ గేయంలోని దుర్గామాత చరణాలను తొలగించారని, కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ మహిళా వ్యతిరేకి అని ఆమె ఆరోపించారు. వందేమాతం గీతంలో ఉన్న దుర్గాదేవి చరణాలను 1937లో తొలగించినట్లు ఇటీవల బీజేపీ నేత సీఆర్ కేశవన్ పేర్కొన్నారు. కొన్ని వర్గాల ప్రజలను సంతోష పెట్టేందుకు నెహ్రూ ఆ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు.

# రేవంత్ రెడ్డి బిల్డప్ బాబాయ్

హైదరాబాద్: రేవంత్ రెడ్డి బిల్డప్ బాబాయ్ అని, ఆయన ఏం మాట్లాడినా అబద్ధమే అంటూ సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. రెండేండ్ల పాలనలో దోపిడీ తప్ప పారదర్శక లేదని, ఆత్మస్తుతి, పరనింద తప్ప రేవంత్ చేసిందేమీ లేదని మండిపడ్డారు. ముఖ్యమంత్రిది ప్రైవేట్ లిమిటెడ్ పాలన అని, తన రెండేండ్ల పాలనలో చేసింది ఒక్కటైనా చెప్పగలడా అని ప్రశ్నించారు. ప్రజాభవన్‌ను జల్సాలకు, విందులు, వినోదాలకు ప్రజాభవన్‌ను కేరాఫ్‌గా మార్చారు అంటూ ఘాటు విమర్శలు చేశారు. పార్టీ నేతలతో కలిసి రేవంత్ రెండేండ్ల పాలనపై తెలంగాణ భవన్‌లో హరీశ్ రావు మీడియాతో మాట్లాడారు. 'రేవంత్ పాలనలో రెండేళ్లుగా దోపిడీ తప్ప పారదర్శకత లేదు. ఆత్మస్తుతి, పరనింద తప్ప రేవంత్ రెండేండ్లలో చేసిందేమీ లేదు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీశారు. రెండేండ్ల పాలనలో రాష్ట్ర ఆదాయం ఎందుకు తగ్గింది?. ఎన్నికల హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్

ప్రభుత్వం విఫలమైంది. బీఆర్ఎస్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అమలు చేశాం. ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో తెలంగాణను నంబర్ వన్‌గా నిలబెట్టాం. ఎన్నో కార్యక్రమాలు చేపట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి చేశామని అన్నారు. ప్రతీరోజు ప్రజల్ని కలుస్తానని రేవంత్ రెడ్డి మేనిఫెస్టోలో చెప్పారు. రేవంత్ రెడ్డి బిల్డప్ బాబాయ్. ప్రమాణ స్వీకారం



చేసిన తర్వాత ఒక్క రోజు మాత్రమే ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్నాడు. నాలుగైదు రోజులు మంత్రులు వచ్చారు.. ఆ తర్వాత వాళు కూడా పత్తా లేరు. ఆ దరఖాస్తులను పట్టించుకున్న నాథుడే లేడు. మేనిఫెస్టోలోని మొదటి కార్యక్రమం, రేవంత్ రెడ్డి మొదటి మాటే తుస్సుమంది. ప్రజా భవన్‌ను జల్సాలకు, విందులకు, వినోదాలకు కేరాఫ్ అడ్రస్‌గా మార్చారు. పొద్దుగాల బ్రేక్‌ఫాస్ట్ మీటింగులు.. మధ్యాహ్నం సెటిల్‌మెంట్లు.. సాయంత్రం గానా భజానాలు, సంగీత్‌లు, ఎంగేజ్‌మెంట్లు, విందులు వినోదాలు జరుగుతున్నాయి. కరీంనగర్ జిల్లాకు చెందిన గొడుగు నాగరాజు అనే రైతు తనకు సమస్య ఉందని ప్రజా భవన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశాడు. అతని ఫోన్‌కు సమస్య పరిష్కారం అయిందని మెసేజ్ వచ్చింది.. కానీ ఇప్పటికీ ఆ సమస్య పరిష్కారం కాలేదు. కేసీఆర్ రాష్ట్రాన్ని ఆరోగ్య తెలంగాణగా తీర్చి దిద్దితే, రేవంత్ రెడ్డి తాగుబోతుల తెలంగాణగా మారుస్తున్నాడు. కేసీఆర్ ప్రతి ఊరికి పల్లె దవాఖానాలు, పెద్ద పెద్ద ప్రభుత్వ హాస్పిటళ్లు కడితే, రేవంత్ రెడ్డి ప్రతి ఊరికి ఒక బారు, పబ్ పెట్టుకోమని చెప్తున్నాడు. ఐటీఐకి, ఐఐటీ, ఐఐఐటీకి తేడా కూడా తెలియని మూర్ఖుడు ఈరోజు ముఖ్యమంత్రిగా, విద్యాశాఖ మంత్రిగా ఉన్నాడు. కల్యాణలక్ష్మి చెక్కులు తీసుకునేందుకు మహిళలు వారి పిల్లలతో వస్తున్నారు. పెళ్లికి సహాయం చేస్తున్నావా లేక పిల్లల 21వ రోజుకు సహాయం చేస్తున్నావా?. కాంగ్రెస్ ప్రభుత్వం కల్యాణలక్ష్మి పథకానికి ఇవ్వాల్సిన రూ.980 కోట్ల నిధులు పెండింగ్‌లో పెట్టింది. అవినీతి ఎలా చేయాలో కాంగ్రెస్ పాలన చూసి నేర్చుకోవాలి. కరప్షన్ నేర్పడానికి కాలేజీ పెడితే.. తెలంగాణ కాంగ్రెస్ కరప్షన్ పాలనను ఒక సిలబస్ మోడల్‌గా పెట్టొచ్చు. ÷నాన్స్‌లో బిల్లు రావాలి అంటే 30 శాతం ఇవ్వాలి. భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్, ఉత్తమ్, ఆర్ఆర్ ట్యాక్స్ తీసుకువచ్చారు. వ్యవస్థీకృత అవినీతికి కాంగ్రెస్ అధిష్టానం బాధ్యత వహించాలి. రెండేండ్లలో నువ్వు జర్నలిస్టులకు చేసింది ఏందన్నారు. . ఒక్క అక్రిడేషన్ కార్డు కూడా ఇవ్వలేదు. జర్నలిస్టుల సంక్షేమాలకు ఒక్క రూపాయి అయినా ఇచ్చావా' అని హరీశ్ రావు దుయ్యబట్టారు.

# పెట్టుబడులు అంటూ ఊదరగొట్టిన బాబు

విశాఖపట్టణం: రాష్ట్రం పారిశ్రామికంగా శరవేగంగా ముందుకెళ్లిపోతుందని రూ.లక్షల కోట్లు పెట్టుబడులు, లక్షల ఉద్యోగాలంటూ చంద్రబాబు ప్రభుత్వం కబుర్లు ఎక్కువగా చెప్పి అందుకు తగ్గట్టు కార్యాచరణ లేకుండా వ్యవహరిస్తుందని సిపిఎం పొలిట్ బ్యూరోసభ్యులు బివిరాఘవులు ఎద్దేవా చేశారు. ఈ కబుర్లు ఈనాటివి కావని సిఐఐ సమ్మిట్లతో రూ.లక్షల కోట్లు వచ్చి పడిపోతున్నాయని చంద్రబాబు ముఖ్యమంత్రిగా తొలినుంచీ ఇవే చెబుతున్నారన్నారు. విశాఖలోని జగదాంబ సిఐటియూ కార్యాలయంలో సోమవారం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె లోకనాథం, విశాఖ జిల్లా కార్యదర్శి ఎం జగ్గునాయుడు సంయుక్త ఆధ్వర్యాన నిర్వహించిన మీడియా సమావేశంలో రాఘవులు మాట్లాడారు. గతంలో వేల ఎకరాల భూములను రైతుల నుంచి తీసుకున్న కార్పొరేట్ల వల్ల ఏం ఒరిగిందని ఆ భూముల్లో గడ్డి తుప్పలు మాత్రమే మొలిచాయని ఏ పరిశ్రమా రాలేదని వ్యాఖ్యానించారు. భూముల కోసం తప్ప పెట్టుబడి ఆసక్తి కనిపించడం లేదన్నారు. పైగా దేశంలోనే విదేశీ పెట్టుబడులు గడచిన 2 ఏళ్లలో రాష్ట్రానికి వచ్చిందేమీ లేదన్నారు. ఐటి మంత్రి లోకేష్ కూడా గడచిన 17 నెలల్లో రూ.20లక్షల కోట్లు పెట్టుబడులను ఆకర్షించామనడం ఈ డబ్బంతా ఎక్కడికి వెళ్లిపోయిందో చెప్పాలని నికరమైన కార్యాచరణ బదులు ఊదరగొట్టడం బాబు, పవన్, లోకేష్‌కు అలవాటుగా మారిందని రాఘవులు వ్యాఖ్యానించారు. 2014-2024 మధ్యకాలంలో రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చింది 1.2 బిలియన్ డార్లేనన్నారు. రాగల 5ఏళ్లలో అంటే 2024-2029నాటికి 500 బిలియన్‌లు వస్తాయన్న ప్రచారం 'హెచ్చులు'గా కొట్టిపారేశారు. భూములు

తీసుకోడానికి ఊదరగొట్టడం తప్ప ఇంకేమీ కాదన్నారు. 20ఏళ్ల క్రితం రైతుల నెల్లూరు జిల్లా కృష్ణపట్నంలో ఆదానీ కోసం 2800 ఎకరాలు, కాకినాడలో సెజ్‌ల కోసం 10వేల ఎకరాలు, అనంతపురంలో 8వేల ఎకరాలు లేపాక్షి కోసం, ప్రకాశం జిల్లా వినుకొండలో 30వేల ఎకరాలు ఇచ్చిన సంగతిని ఉటంకిస్తూ ఈ భూములన్నీ పెట్టుబడిదారుల స్పెక్యులేషన్ వ్యాపారానికి వాడుకున్నారు తప్ప ఈ ప్రాంతాల్లో ఏ పరిశ్రమ వచ్చిందని, భూములిచ్చిన రైతులకు ఏం పరిహారం ఇచ్చారంటూ ప్రశ్నించారు. డేటా సెంటర్లు అవసరమే కాని అందులో వచ్చే ఉద్యోగాలు 300 కంటే మించవని, గూగుల్‌కి చౌకగా నీరు, విద్యుత్ ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టు పేరుతో గాలి, నీరు వారి ప్రయోజనం కోసం తప్ప ఉపాధి కల్పించేవి కాదన్నారు. ఆదానీ కోసమో టాటా కోసమో కాదని, రాష్ట్రం కోసం నిజంగా ఉపాధి కల్పించాలనుకుంటే ప్రపంచంలో ఉపాధి సృష్టించగల ఫుట్‌వేర్, గార్మెంట్, టెక్స్‌టైల్ ఇండస్ట్రీ, ఫుడ్ ప్రాసెసింగ్

పరిశ్రమలు పెట్టాలని రాఘవులు డిమాండ్ చేశారు. కాబట్టి ఇప్పటికే సేకరించిన భూములపై పరిశ్రమలు పెట్టేందుకు కేంద్రీకరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి సిపిఎం సలహాఇస్తుందన్నారు. రాష్ట్ర భవిష్యత్ కోసం భూములు ఇవ్వాలే తప్ప అది ఆ భూమిలిచ్చే రైతులకూ ఉపయోగపడా లన్నారు.

# ఏ వర్గానికి న్యాయం చేశారు?

## కాంగ్రెస్ రెండేళ్ల పాలనపై చర్చకు సిద్ధమా..
## భూములు అమ్మకపోతే పూట గడవని స్థితి
## భాజపా మహాధర్నాలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



హైదరాబాద్: కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో రాష్ట్రంలో ఏ వర్గానికి న్యాయం చేశారో చెప్పాలని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ చెప్పిన మార్పు ఏ రంగంలో వచ్చిందో చెప్పాలన్నారు. సీఎంగా కేసీఆర్ స్థానంలో రేవంత్‌రెడ్డి వచ్చారు.. గులాబీ జెండా పోయి కాంగ్రెస్ జెండా వచ్చింది.. తప్ప మార్పేమీ లేదని విమర్శించారు. రెండేళ్ల విజయోత్సవ పాలన పేరుతో ముఖ్యమంత్రి పర్యటిస్తున్నారని.. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఎన్ని.. అమలు చేస్తున్నవి ఎన్ని.. అని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు.కాంగ్రెస్ హామీల అమలు, రెండేళ్ల పాలనపై ఇందిరాపార్క్, ప్రెస్‌క్లబ్ లేదా ప్రజాభవన్‌లో చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఆదివారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద భాజపా ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు నేతృత్వంలో 'గల్లంతైన గ్యారంటీలు - నెరవేరని హామీలు.. రెండేళ్ల ప్రజాపాలన వంచనలో కాంగ్రెస్ వైఫల్యాల చిట్టా' పేరిట భాజపా నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్యనేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. "రైతులు, నిరుద్యోగులు, బీసీ, ఎస్సీ, ఎస్టీలు, ఉద్యోగులు, తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు ఇచ్చిన హామీలు అమలయ్యాయా? ఏ విషయంలో ఈ ప్రభుత్వం ప్రజాపాలన విజయోత్సవాలు చేస్తోంది? పార్టీ ఫిరాయింపులు సహా రాష్ట్రంలో పాలనలో ఏ మార్పూ రాలేదు. ఆర్టీసీ బస్సుల్లో మహిలకు ఉచిత ప్రయాణం, సన్నబియ్యం పంపిణీ గురించి తప్ప మరో హామీ గురించి సీఎం మాట్లాడటం లేదు. రేవంత్‌రెడ్డి సర్కారు ఘనంగా చెబుతున్న సన్నబియ్యం పంపిణీలోనూ ప్రతి కిలోకి కేంద్రంలోని భాజపా ప్రభుత్వం రూ.43 ఇస్తుండగా రాష్ట్ర ప్రభుత్వం రూ.13 మాత్రమే వెచ్చిస్తోంది. గత భారాస పాలనలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఆ పార్టీలో చేరారు. ఇప్పుడు భారాస ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరారు. ఎందులో మార్పు వచ్చిందో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చెప్పాలి. పదేళ్లలో గత భారాస ప్రభుత్వం భూములను అమ్మకానికి పెట్టింది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా భూములు అమ్మకపోతే పూట గడవని.. ఉద్యోగులకు జీతాలు, రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్లు, సంక్షేమ పథకాలు ఇవ్వలేని పరిస్థితి. మద్యం అమ్మకపోతే కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వలేని దుస్థితి. అధికారంలోకి వస్తే బెల్ట్‌షాపులు లేకుండా చేస్తామని కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో పెట్టింది. రెండేళ్లయినా వాటిని ఎందుకు మూసేయలేదు? మద్యం అమ్మకాలతో రూ.లక్ష కోట్లకుపైగా ప్రజల నుంచి దోపిడీ చేయాలని ప్రభుత్వం చూస్తోంది" అని విమర్శించారు.

**కాంగ్రెస్‌ను గద్దె దించేవరకు పోరాటం: రామచందర్‌రావు**

హామీలను అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించేవరకు పోరాటం కొనసాగిస్తామని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. మహాధర్నా మహాధర్మయుద్ధంగా మారుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజాఉద్యమాన్ని బలంగా కొనసాగిద్దామని పిలుపునిచ్చారు. గ్రామాల్లో కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నిలబడే సర్పంచి అభ్యర్థులను బెదిరిస్తూ హౌస్‌అరెస్టు చేస్తున్నారని ఆరోపించారు. "కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు, 420 హామీలతో ప్రజలను నమ్మించి మోసం చేసింది. గత భారాస పాలనలో 'సీఎం అండ్ సన్' మోడల్ ఉండేది. కాంగ్రెస్ పాలనలో 'సీఎం అండ్ బ్రదర్స్' మోడల్‌గా మారింది" అని విమర్శించారు. కార్యక్రమంలో భాజపా ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు లక్ష్మణ్, పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డి.కె.అరుణ, భాజపా ఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు వెంకటరమణారెడ్డి, రాకేష్‌రెడ్డి, పాయల్ శంకర్, ఎమ్మెల్సీ మల్క కొమరయ్య, భాజపా నేతలు మురళీధర్‌రావు, పొంగులేటి సుధాకర్‌రెడ్డి, బీబీ పాటిల్, సీతారాంనాయక్, పెద్దిరెడ్డి, ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్, బండ కార్తికరెడ్డి, అంజిరెడ్డి పాల్గొన్నారు.

# అక్కడ సీక్రెట్ బంకర్ నిర్మించుకుంటున్న మార్క్ జుకర్‌బర్గ్..

ప్రపంచంలోనే అత్యంత కుబేరుల్లో ఒకరైన మెటా సీఈఓ మార్క్ జుకర్‌బెర్గ్.. హవాయి దీవుల్లో పెద్ద మొత్తంలో భూమి కొనుగోలు చేశారట. అక్కడే ఒక విలాసవంతమైన ఎస్టేట్ నిర్మించుకునే పనిలో ఉన్నట్లు తెలుస్తోంది. దీని కోసం ఏకంగా 260 మిలియన్ డాలర్లు ఖర్చు పెడుతున్నట్లు సమాచారం.

ఫేస్‌బుక్ మాతృసంస్థ మెటా ఫౌండర్ మార్క్ జుకర్‌బర్గ్ ఇప్పుడు ప్రపంచంలోని కుబేరుల్లో టాప్-10లో ఉటారు. ఈయన ఇప్పుడు హవాయి ద్వీపాల్లోని కవాయిలో కొంత భూమి కొనుగోలు చేసేందుకు కొన్నేళ్లుగా ప్రయత్నాలు చేసినట్లు తెలుస్తోంది.



అక్కడే ఇప్పుడు విలాసవంత ఎస్టేట్‌ను నిర్మించుకుంటున్నట్లు సమాచారం. దీంట్లోనే ఒక రహస్య బంకర్ ఏర్పాటు చేసుకుంటున్నట్లు ఇప్పటికే అంతర్జాతీయ మీడియాల్లో కథనాలు వస్తున్నాయి. హవాయి ద్వీపాల్లోని కవాయి ప్రాంతంలో దాదాపు 1400 ఎకరాల భూమిని మార్క్ జుకర్‌బర్గ్ కొనుగోలు చేశారట. దీంట్లో ఏకంగా 5 వేల చదరపు అడుగుల్లో బంకర్ నిర్మిస్తున్నారు. బంకర్‌లోనే విద్యుత్, ఆహారం వంటి సదుపాయాలు ఉండేలా ఏర్పాట్లు చేసుకుంటున్నారు మార్క్. దీని కోసం 260 మిలియన్ డాలర్ల వరకు ఖర్చు పెడుతున్నట్లుగా తెలుస్తోంది. ఇది భారత కరెన్సీలో దాదాపు రూ. 2 వేల కోట్లకుపైనే ఉంటుందంట. అయితే దీనిపై ఇప్పటివరకు మార్క్ జుకర్‌బర్గ్ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. ఈ ప్రాజెక్ట్ విషయాలు ఎక్కడా బయటికి రాకుండా జుకర్‌బర్గ్ జాగ్రత్త పడుతున్నట్లుగా తెలిసింది. దీనికి సంబంధించిన వివరాల్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన చాలా మంది సహచరుల్ని ప్రాజెక్ట్ నుంచి తప్పించినట్లు అక్కడ పనిచేస్తున్న కార్మికులు చెప్పారట. ఆ ప్రాజెక్ట్ వివరాల్ని బయటకు వెల్లడిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించగా.. అక్కడ ఫొటోలు తీసుకునేందుకు కూడా కార్మికులు భయపడుతున్నారట. కవాయి దీవుల జనాభా దాదాపు 73 వేలుగా ఉంది. స్వర్గాన్ని తలపించే ఈ ప్రాంతాన్ని ది గార్డెన్ ఐల్‌గా చెబుతుం టారు. ప్రపంచవ్యాప్తంగా సంపన్నులకు ఈ ప్రాంతం వేదికగా నిలుస్తుంటుంది.

## కేంద్ర నిధులు రాకుండా కిషన్‌రెడ్డి అడ్డుకుంటున్నారు!

### పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ఆరోపణ

నిజామాబాద్: కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి దక్కాల్సిన నిధులను కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అడ్డుకుంటున్నారని పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బొమ్మ మహేశ్‌కుమార్ గౌడ్ ఆరోపించారు. నిజామాబాద్‌లో ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 'హైదరాబాద్ మెట్రో ప్రాజెక్టు, మూసీ నది ప్రక్షాళన సహా రాష్ట్రంలో చేపట్టిన వివిధ ప్రాజెక్టులకు కేంద్రం నిధులివ్వడం లేదు. ఇందుకు కిషన్‌రెడ్డే కారణం. ఈ నేపథ్యంలో రాష్ట్ర అభివృద్ధి, రాజకీయాలపై మాట్లాడే హక్కు ఆయనకు లేదు. ఒక కేంద్ర మంత్రిగా రాష్ట్రానికి నిధులొచ్చేలా ప్రత్యేక శ్రద్ధ కనబర్చడంలో ఆయన విఫలమయ్యారు' అని మహేశ్‌కుమార్ గౌడ్ ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్ల పాలనలో అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేసిందని, గ్లోబల్ సమిట్ నేపథ్యంలో యావత్ ప్రపంచం తెలంగాణ వైపు చూస్తోందని ఆయన పేర్కొన్నారు.



# పాఠాలు నేర్చుకోని కాంగ్రెస్ నేతలు !

అసమర్థ రాజకీయాల వల్ల ప్రజా సమస్యలపై పోరాడడంలో కాంగ్రెస్ విఫలం అవుతూనే ఉంది. కాంగ్రెస్ అధ్యక్ష బాధ్యతలను చేపట్టాక రాహుల్ వైఫల్యం చూశాం. ఆయన ఓ రకంగా పారిపోయాడనే చెప్పాలి. దేశం ఎదుర్కొంటున్న సమస్యలపై స్పష్టమైన అవగాహన లేదు. అందుకే రాహుల్ ఎప్పుడూ విఫల నాయకుడిగానే ఉంటున్నారు. మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలంటే ఓ ఎజెండా ఉండాలి. కానీ రాహుల్‌కు అలాంటిదేమీ లేదని గత పదేళ్లుగా చూస్తూనే ఉన్నాం. ఓట్ చోరీ, గద్దీ చోడ్ అంటూ నినాదాలు, పార్లమెంట్ సమయాన్ని వృధా చేయడం, పేరుకు ఖర్గేను అధ్యక్షుడిని చేయడం వంటివన్నీ పనిచేయవని గుర్తిచడం లేదు. వంశపారంపర్య రాజకీయాలు చేయడం మానుకోవడం లేదు. వారి ఇంటినుంచే ముగ్గురు ఎంపిలో ఉన్నారు. తల్లీకొడుకు, కూతురు ఎంపిలు. అల్లుడు రాబర్ట్ వాద్రా కూడా రెడీగా ఉన్నాడు. పాదయాత్ర తప్ప రాహుల్ చేసింది, దేశానికి ఒరగబెట్టిందీ ఏమీ లేదు. గత పదేళ్ల యూపిఏ పాపాలను ప్రజల మరచిపోలేదు. మోడీ పాలనను, మోడీ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడానికి పార్లమెంట్ మంచి వేదిక. అయితే సమస్యలను ఎండగట్టే ప్రయత్నం చేయకుండా కేవలం..రచ్చ చేయడం ద్వారా మాత్రమే కాంగ్రెస్ అధికారంలోకి రావాలని చూస్తోంది. అలా చేసి గత ఎన్నికల్లో ధమాల్ మంది. మరో నాలుగేళ్ల వరకు ఆ అవకాశం లేదు. ఈ లోగా కాంగ్రెస్ అంతర్గత సమస్యలను పరిష్కరించుకోవడం, ప్రజా సమస్యలపై దీర్ఘకాలిక పోరాటం చేయడం విపక్ష నేతగా రాహుల్ పనిచేయాలి. కర్నాటకలో సిఎం కుర్చీ కోసం కుమ్ములాటలు సాగుతున్నాయి. దీనిని సమర్థంగా పరిష్కరించే ధైర్యం రాహుల్‌కు లేదు. ఎందుకంటే కరవమంటే కప్పకు..విడవమంటే పాముకు కోపం అన్నట్లుగా కర్నాటక వ్యవహారం ఉంది. రెండున్నరేళ్లు అయ్యింది కనుక డికె శివకుమార్‌కు ఒప్పందం ప్రకారం సిఎం సీటు అప్పగించాలి. దీనిని కూడా సమర్థంగా నిర్వహించలేక పోతున్నారు. పార్టీ అధిష్ఠానం ఆదేశం మేరకు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఆ పదవిని ఆశిస్తున్న డీకే శివకుమార్ మధ్య ఇటీవల బ్రేక్ ఫాస్ట్ మీటింగ్‌లు జరిగాయి. అయినంత మాత్రాన సమస్య సమిసిపోదు. ఏం చేయాలో కాంగ్రెస్ అధ్యక్షుడు గా ఉన్న కార్నాటక నేత ఖర్గేకే తెలియదు. సమస్యను పరిష్కరించే సత్తా ఖర్గేకు లేదు. ఇంటిపోరునే పరిష్కరించుకోలేని నేతలు బిజెపిపై వేలెత్తి చూపడం ప్రజలు గమనించడం లేదనుకుంటే ఎలా? వీరి సమర్థత ఎలాంటిదో దీనిని బట్టి తెలుసుకోవచ్చు. కష్టకాలంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని గాడిన పెట్టేందుకు కఠిన నిర్ణయాలు తీసుకోవడానికి పార్టీ హై కమాండ్ సుముఖంగా లేదు. అంతెందుకు శశిథరూర్ లాంటి వారిని కంట్రోల్ చేసుకునే ధైర్యం లేదు. అంతకుమించి రాజకీయ నైపుణ్యం రాహుల్‌కు లేదు. వందిమాగధులు చెప్పింది విని తలూపే రాహుల్‌కు రాజకీయ నాయకత్వ లక్షణాలు అస్సలు లేవు. అందుకే విఫల విపక్షంగా ఉండడం వల్లనే మోడీ ఓ రకంగా నిరంకుశ నేతగా ఎదిగారని చెప్పాలి. పార్టీలో సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు అవసరమైన కఠిన నిర్ణయాలు తీసుకోగల తెగువ, సత్తా పార్టీ నాయకత్వానికి లేవని చెప్పాలి. గత సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ బతికి బట్టకట్టింది. అది కేవలం మోడీపై వ్యతిరేకత కారణంగానే అని చెప్పాలి. ఈ పరిస్థితి కారణంగా రాహుల్‌గాంధీ నాయకత్వం పట్ల ప్రజల్లో నమ్మకం పెరిగిందని చెప్పడానికి లేదు. సొంత పార్టీ నేతల నుంచి ఆదరాభిమా నాలు కూడా ఇప్పుడు పెద్దగా దక్కడం లేదు. కర్నాటక, తెలంగాణల్లో స్థానిక పరిస్థితులు, స్థానిక నేతల వ్యూహాలే కాంగ్రెస్‌ను గెలిపించగలిగాయి. భారత రాజ్యాంగ ప్రతిని వెల్లిన ప్రతిచోటా ఎత్తిచూపుతూ జాతి నిర్మాణానికి అంటూ ఆయన నినాదాలను వల్లె వేసినంత మాత్రాన కాంగ్రెస్ బతికి బట్టకట్టడం జరగదు. అనివార్యంగానే నెహ్రూ కుటుంబంపై ఉన్న ఆదరణతో కాంగ్రెస్ శ్రేణులు రాహుల్ నాయకత్వాన్ని అంగీకరించాయి. కాంగ్రెస్‌కు తిరుగులేని నాయకుడుగా ఆయన ఆవిర్భవించారు. మరి పార్టీపై మరింత పట్టు సాధించేందుకు ఆయన పూనుకున్నారా.

ఉత్తేజిత దినపత్రిక

# ప్రభుత్వం కందుల కొనుగోలు కేంద్రాలను తక్షణమే ఏర్పాటు చేయా

**క్వింటం పదివేల చొప్పున మద్దతు ధరను ప్రకటించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలి.**

**బెంగళూరు%-%మంత్రాలయం ప్రధాన రహదారి పై ధర్నా.**

**రోడ్డుకు ఇరువైపులా పెద్ద ఎత్తున నిలిచిపోయిన వాహనాలు.**

**రైతుల సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి.**

**భారత కమ్యూనిస్టు పార్టీ.**

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



రైతులు పండించిన కంది పంటను క్వింటం పదివేల చొప్పున ప్రభుత్వమే కొనుగోలు చేయాలని తుగ్గలి మండల భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రోజున మండల కేంద్రమైన తుగ్గలిలోని బెంగళూరు మంత్రాలయం ప్రధాన రహదారిపై రైతులతో కలిసి సిపిఐ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున ధర్నాను నిర్వహించి రోడ్డును దిగ్బంధం చేశారు.రోడ్డు దిగ్బంధం కావడంతో రోడ్డుకు ఇరువైపులా పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కంది పంటకు తక్షణమే పదివేల రూపాయల మద్దతు ధరను ప్రకటించి రైతుల ద్వారా ఎటువంటి నిబంధనలు లేకుండా కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు.అధిక వర్షాలతో కంది పంట పూర్తిగా దెబ్బ తినడంతో రైతులు కందుల దిగుబడి లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు తెలియజేశారు.ఎకరాకు 20 నుండి 25 వేల రూపాయల చొప్పున పెట్టుబడి పెడితే ఎకరానికి కనీసం 5 వేల రూపాయలు దిగుబడి రావడంలేదని వారు తెలియజేశారు. ఇలాంటి పరిస్థితుల వలన రైతులకు అప్పులు పెరిగిపోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని వారు తెలియజేశారు.ఇంతగా రైతాంగం నష్టపోతుంటే కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయని వారు తెలియజేశారు.తుగ్గలి మండలాన్ని తక్షణమే కరువు మండలంగా ప్రకటించి, రైతులకు పంట నష్టపరిహారాన్ని అందజేసి రైతులను ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కనీసం పండించిన పంటను కూడా ప్రభుత్వాలు మద్దతు ధరలకు కొనడం లేదని,దళారుల చేతిలో రైతులు తక్కువ ధరలకే ధాన్యాన్ని అమ్ముకొని మరింత నష్టపోతున్నారని వారు తెలియజేశారు. కంది పంటను పదివేల రూపాయల మద్దతు దరతో ప్రభుత్వం తక్షణమే కొనుగోలు చేయాలని వారు తుగ్గలి తహసిల్దార్ రవికు వినతి పత్రాన్ని అందజేశారు.అనంతరం తహసిల్దార్ మాట్లాడుతూ ఈ సమస్యను జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళ్లి రైతుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో వారు ధర్నాను విరమించుకున్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నబి రసూల్,మండల కార్యదర్శి సుల్తాన్, మండల సమితి సభ్యులు రోల్లపాడు వెంకటేష్,ఉప్పర్లపల్లె సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి,వైయస్సార్సీపి నాయకులు, కార్యకర్తలు,రైతు సంఘం నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.





## ఎన్నికల్లో అడిగిన మాట నేరవేర్చిన ఎమ్మెల్యే

**_(ఉత్తేజిత న్యూస్)**

గోనెగండ్ల మండలం గంజహాళ్లి గ్రామంలో :-శ్రీరామ, దత్తాత్రేయ దేవాలయం ఏర్పాటు చేయాలని గంజిహాళ్లి గ్రామస్తులు ఎన్నికల్లో అడిగిన మాట నేరవేర్చిన ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర రెడ్డి నేరవేర్చారని గంజిహాళ్లి గ్రామస్తులు కృష్ణమ్మ నాయుడు, రంగారెడ్డి,సుభాన్ స్వామి టీడీపీ గ్రామ అధ్యక్షుడు తలారి శ్రీనివాసులు, మరియు గ్రామస్తులు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర రెడ్డి కి శాలువా, పూలమాల వేసి సన్మానం చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గంజిహాళ్లి గ్రామంలో శ్రీరామ, దత్తాత్రేయ, దేవాలయం ఏర్పాటు చేస్తామని తెలిపారు. అలాగే దేవాలయం ఏర్పాటుకు ప్రతిపాదనలు, తయారు చేసి దేవాదాయ శాఖ మంత్రి కి అందజేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఇందుకుగాను గంజిహాళ్లి గ్రామస్తులు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర రెడ్డి కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## ఐటీసీ వారి సహకారంతో ఇనిస్ట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ వారి ఆధ్వర్యంలో ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా ప్రాజెక్టు

**కర్నూల్ జిల్లా(ఉత్తేజిత న్యూస్)**



అర్బన్లో ఉన్న కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయం హై స్కూల్, కర్నూలు నందు అయోడిన్ లోపం వలన కలిగే ఆరోగ్య సమస్యల పైన సూక్ష్మ పోషకాహారం పైన అవగాహన కార్యక్రమం నాటక రూపంలో నిర్వహించడం జరిగింది ఈ ప్రోగ్రాం కి హెడ్మాస్టర్ మరియు ఏఎన్ఎం హాజరయ్యారు మాట్లాడుతూ మనం తినే రోజువారి భోజనంలో ప్రతిరోజు ఆకుకూరలు, కూరగాయలు ఎక్కువగా ఉండేలా అదే రకంగా పండ్లు ప్రతిరోజు తినేలా చూసుకోవాలని తెలిపారు.స్కూల్ హెడ్మాస్టర్ సలోమి విక్టర్ మరియు టీచర్స్ అదేవిధంగా ఈ కార్యక్రమానికి డిస్టిక్ కో ఆర్డినేటర్ వేణుగోపాల్ గ, ఏఎన్ఎం, పాఠశాల సిబ్బంది మరియు గ్లోబల్ ఐడి డెఫిషియన్సీ డిసార్డర్ పరంగా మాట్లాడినారు ఐజీడి సిబ్బంది కొండయ్య, హనుమంతు, కిరణ్ కుమార్, సుధాకర్, శాంతరాజు ఈ కార్యక్రమానికి హాజరు కావడం జరిగింది.

# వైద్య విద్య అందని ద్రాక్ష: వైసిపి జబ్బర్,మన్సూర్






## వైద్య విద్యా ప్రైవేటీకరణపై వైసీపీ శ్రేణుల ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు డిసెంబర్ 8:**


కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత వైద్య విద్య అందని ద్రాక్షగా మారిందని వైసీపీ రాష్ట్ర నాయకులు జబ్బర్, పట్టణ అధ్యక్షులు మన్సూర్ కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పేర్కొన్నారు. సోమవారం పొట్టి శ్రీరాములు సెంటర్లో వైఎస్ఆర్సీపీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు సురేష్ యాదవ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాధురి గౌడ్, వైఎస్ఆర్సీపీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో కోడి సంతకాల సేకరణ జరిగింది.ఈ సందర్భంగా వైసీపీ నాయకుడు జబ్బర్, పట్టణ అధ్యక్షులు మన్సూర్, వైసీపీ శ్రేణులు మాట్లాడుతూ ప్రజాస్వామ్యం పై దాడి చేయడమే. కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలఅమలు కన్నా వైసిపి నేతలపై కార్యకర్తలపై కేసులు నమోదు చేయడానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో ప్రజాసమస్యలపై నిత్యం పోరాటం చేస్తుంది. ముఖ్యంగా వైద్య, విద్య ప్రైవేటీకరణతో నిరుపేద వైద్య విద్యార్థులకు అందని ద్రాక్షగా మారిందని అన్నారు.మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రానికి 17 మెడికల్ కాలేజీలు తీసుకువస్తే, చంద్రబాబు వాటిని ప్రవేటీకరణ చేయడం దారుణంమని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఒక్క రూపాయి కట్టకుండా రైతు భరోసా కేంద్రాల్లో మీ భూమిని నమోదు చేసుకుంటే మీకు నష్టం జరిగితే ఎవరి ప్రమేయం లేకుండా డైరెక్ట్ గా రైతుల అకౌంట్లో వేసిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డి దే నన్నారు. టిడిపి ప్రభుత్వ అధికారం చేపట్టినాక రైతులు యూరియా కోసం రోడ్లమీద నిలబడిన పరిస్థితి..

పండిన పంటలకు గిట్టుబాటు ధర లేక పండించిన పంటను రోడ్లమీద పోసిన పరిస్థితి ఏర్పడిందన్నారు.ఈ కార్యక్రమం యువజన విభాగం అధ్యక్షులు లడ్డు,సతీష్ రెడ్డి, సమివు ల్లా ,నాయక్, మహబూబ్, మిట్టు, లక్కీ,మహేష్,కరీం,మధు, శశాంక్,నేతలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్‌కు గర్వకారణం..

**పీఎంపీ%-%ఆర్ఎంపీ అసోసియేషన్ జాతీయ చైర్మన్‌గా డా. కేజీ గోవిందరెడ్డి ఎన్నిక..**

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూర్. డిసెంబర్ 08**



ఢిల్లీలోని ఆంధ్రప్రదేశ్ భవన్‌లో 18 రాష్ట్రాల గ్రామీణ వైద్య సంఘాల ఆధ్వర్యంలో జాతీయ స్థాయి సదస్సు ఘనంగా నిర్వహించబడింది. ఈ సదస్సుకు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ జేఏసీ చైర్మన్ డా. కేజీ గోవిందరెడ్డిని జాతీయ పీఎంపీ%-%ఆర్ఎంపీ అసోసియేషన్ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

దేశవ్యాప్తంగా పేద ప్రజలకు మెరుగైన ప్రాథమిక వైద్య సేవలు అందించడం కోసం, అలాగే సుమారు 50 లక్షల మంది గ్రామీణ వైద్యుల భవిష్యత్తు భద్రత కోసం ఆయన సతతంగా చేస్తున్న కృషికి, జాతీయ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డా. కేజీ గోవిందరెడ్డి కి పలువురు నాయకులు అభినందనలు తెలియజేశారు."పేద ప్రజలకు మొదటి చికిత్స అందించడమే మా ప్రధాన లక్ష్యం" అని డా. కేజీ గోవిందరెడ్డి తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలను మరింత విస్తృతంగా అందుబాటులోకి తీసుకురావడమే తమ ధ్యేయమని పేర్కొన్నారు.

ఈ విజయానికి నందికొట్కూరు తాలూకా, కర్నూలు జిల్లా గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం తరఫున డా. కేజీ గోవిందరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# వేదాంతు విజ్ఞాన్ సంయుక్తంగా విద్యకు చారిత్రాత్మక క్షణం




**నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య**

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు డిసెంబర్ 8 :**




నందికొట్కూరు విద్యా రంగానికి కొత్త దిశను చూపించే చారిత్రాత్మక క్షణం ఈ రోజు శ్రీ విజ్ఞాన్ జూనియర్ కాలేజీ ఆవరణలో ఆవిష్కృతమైంది. వేదాంతు మరియు విజ్ఞాన్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన అత్యాధునిక వేదాంతు లెర్నింగ్ సెంటర్ను ఘనంగా ప్రారంభించిన ముఖ్య అతిథి ఎమ్మెల్యే గిత్త జయసూర్య హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలేజీ కరస్పాండెంట్ గాంధీ,విజన్ జూనియర్ కళాశాల డైరెక్టర్ డాక్టర్. వినోద్ కుమార్

మాట్లాడుతూ వేదాంత విజ్ఞాన్ కలయిక భవిష్యత్ తరాలకు గేమ్-చేంజర్ అవుతుందని పేర్కొన్నారు.విద్యార్థుల సామర్థ్యాలను ప్రపంచ స్థాయి వేదికపై నిలబెట్టే శక్తి ఈ భాగస్వామ్యంలో ఉందని ఆయన ప్రసంగంలో హైలైట్ చేశారు. విజ్ఞాన్ విద్యాసంస్థ గత సంవత్సరాల్లో సాధించిన అసాధారణ విజయాలను, ఫలితాల్లో నమోదు చేసిన విశేష పురోగతిని, సంస్థ నిర్మించిన విశ్వాసాన్ని స్పష్టంగా వివరించారు. "విజ్ఞాన్ యొక్క శ్రమ, క్రమశిక్షణ, మరియు నాణ్యతపైన నిలిచిన అంకితభావమే మన విజయాల పునాది" అని ఆయన గర్వంగా పేర్కొన్నారు.కొత్తగా ప్రారంభమైన వేదాంతు లెర్నింగ్ సెంటర్ పై ప్రీమియమ్ ప్రెజెంటేషన్ అందించారు. జాతీయ స్థాయి టాప్ ఫ్యాకల్టీ, ఏ వన్ ఆధారిత లెర్నింగ్, అధునాతన డిజిటల్ మాడ్యూల్స్ ఎలా విజ్ఞాన్ విద్యార్థులకు అత్యుత్తమ ఫలితాలు అందించబోతున్నాయో స్పష్టంగా వివరించారు.

"విజ్ఞాన్ పట్టుదల ం వేదాంతు టెక్నాలజీ = భవిష్యత్ విజయాల నూతన సమీకరణం" అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్, డైరెక్టర్ పరమేశ్ , సునీత , గాంధీ నాయుడు , రహమాన్ పట్టణ టీడీపీ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, లాయర్ జాకిర్, బీసీ సెల్ టీడీపీ అధ్యక్షులు వేణు, ఏ పి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం తాలూకా అధ్యక్షులు రాగిణీ నర్సరాజు, నందికొట్కూరు రూరల్ సీఐ సుబ్రమణ్యం, పట్టణ సిఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఏ ఐ టి యూ సి రాష్ట్ర కార్యదర్శి ఎం రమేష్ బాబు, రైతు సంఘం నాయకులు రాజు, ఎం ఆర్ పి ఎస్ నాయకులు గిత్త ప్రతాప్, తదితరులు..

## ఏపీ స్టేట్ ఉమెన్స్ కమిషన్ చైర్మన్ రాయపాటి శైలజను మర్యాదపూర్వకంగా కలిసిన

**: ఏపీ ఈడబ్ల్యుఐడీసీ రాష్ట్ర డైరెక్టర్ జి.నాగముని**

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు డిసెంబర్ 8:**





కర్నూలు పట్టణంలోని, స్టేట్ గెస్ట్ హౌస్ లో ఏపీ స్టేట్ ఉమెన్స్ కమిషన్ చైర్మన్ రాయపాటి శైలజను ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ జి.నాగముని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, పూల బోకే చేతికి అందించి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏపీ ఈడబ్ల్యూఐడిసి రాష్ట్ర డైరెక్టర్ జీ.నాగముని ఉమెన్స్ కమిషన్ చైర్మన్ రాయపాటి శైలజ తో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రసాద్, చంద్రశేఖర్, నాగార్జున, రాయపాటి శ్రీనివాసులు, తదితర నాయకులు పాల్గొనడం జరిగింది.



## పీఎస్‌కే, ఆర్‌సీబీ, ముంబైని వెనక్కి నెట్టిన
# పంజాబ్ కింగ్స్!

ఏడాది(2025) నెటిజన్లు అత్యధికంగా సెర్చ్ చేసిన అంశాల జాబితాను గూగుల్ ప్రకటించింది. క్రీడా జట్ల విభాగంలో ఐపీఎల్ నుంచి పంజాబ్ కింగ్స్ అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది. ఐపీఎల్ 2025 సీజన్‌లో విజేతగా నిలిచిన ఆర్‌సీబీ కంటే.. పంజాబ్ కింగ్స్ గురించే నెటిజన్లు అత్యధికంగా సెర్చ్ చేశారు. అత్యధిక టైటిళ్లు గెలిచిన ముంబై ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్ కూడా ఈ లిస్ట్‌లో వెనకబడ్డాయి. మొత్తం నాలుగు ఐపీఎల్ జట్లు టాప్ 10లో చోటు దక్కించుకున్నాయి. ఐపీఎల్ 2025 సీజన్ ఆర్‌సీబీకి బాగా కలిసొచ్చింది. 18 ఏళ్ల నిరీక్షణ తర్వాత ఆర్‌సీబీ విజేతగా నిలిచింది. ఫైనల్లో పంజాబ్ కింగ్స్‌ను ఓడించి ఆర్‌సీబీ తొలిసారి ఐపీఎల్ టైటిల్‌ను ముద్దాడింది. అయినా ఆ జట్టు టాప్ సెర్చ్‌లో లేదు. విరాట్ కోహ్లీ, ధోనీ, రోహిత్ శర్మ వంటి బిగ్ స్టార్స్ ఉన్నప్పటికీ.. ఆర్‌సీబీ, సీఎస్‌కే, ముంబై ఇండియన్స్ అత్యధికంగా సెర్చ్ చేసిన జట్లలో టాప్-3లో లేకపోవడం అభిమానులు ఆశ్చర్యానికి గురి చేసింది. ఈ మూడు స్టార్ టీమ్స్‌ను వెనక్కునెట్టి పంజాబ్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ అగ్రస్థానంలో నిలిచాయి. అత్యధికంగా సెర్చ్ చేసిన ఐపీఎల్ టీమ్స్‌లో ఈ రెండు జట్లు టాప్‌లో నిలిచాయి. ఐపీఎల్ అరంగేట్రం నుంచి ఉన్న పంజాబ్ కింగ్స్ ఇప్పటి వరకు ఒక్క టైటిల్ గెలవలేదు. కానీ ఈసారి అద్భుత ప్రదర్శనతో నెటిజన్ల దృష్టిని ఆకర్షించింది. అత్యధికంగా సెర్చ్ చేసిన క్రీడా టీమ్స్ జాబితాలో పంజాబ్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ నాలుగు, ఐదో స్థానంలో నిలిచాయి. 2008 నుంచి ఆడుతున్నా ఒక్క ట్రోఫీ కూడా గెలవని ఈ జట్లు నెటిజన్ల దృష్టిని ఆకర్షించాయి. గుజరాత్ టైటాన్స్, లక్నో సూపర్ జెయింట్స్ 6, 7 స్థానంలో నిలవగా.. ఫుట్‌బాల్ క్లబ్ పారిస్ సెయింట్ జెర్మైన్ టీమ్ టాప్‌లో నిలవగా.. పోర్చుగీస్ ఫుట్‌బాల్ టీమ్ ఎస్‌ఎల్ బెంఫికా రెండో స్థానంలో నిలిచింది.

## స్మృతి చేతి వేలికి నిశ్చితార్థపు ఉంగరం ఎక్కడ?



భారత మహిళా క్రికెట్ జట్టు వైస్ కెప్టెన్ స్మృతి మంధాన, పలాష్ ముచ్చల్ వివాహం నవంబర్ 23న జరగాల్సి ఉంది. అయితే, స్మృతి మంధానా తండ్రి ఆరోగ్యం క్షీణించడంతో పెళ్లి వాయిదా పడింది. ఆ తర్వాత సోషల్ మీడియాలో పలాష్ ముచ్చల్ గురించి చర్చలు జరిగాయి. ఈ మొత్తం వ్యవహారం తర్వాత స్మృతి మంధాన సోషల్ మీడియాలో మొదటి పోస్ట్ చేసింది. ఈ పోస్ట్ పెళ్లి లేదా పెళ్లి తేదీకి సంబంధించినది కాదు, టూత్‌పేస్ట్ బ్రాండ్ కోసం చేసిన ప్రమోషనల్ వీడియో. ఈ పోస్ట్ చూసిన నెటిజన్లు స్మృతి చేతి వేలికి నిశ్చితార్థపు ఉంగరం లేదని కామెంట్స్ చేస్తున్నారు. భారత మహిళా క్రికెట్ జట్టు వైస్ కెప్టెన్ స్మృతి మంధాన, పలాష్ ముచ్చల్ వివాహం నవంబర్ 23న జరగాల్సి ఉంది. అయితే, స్మృతి మంధానా తండ్రి ఆరోగ్యం క్షీణించడంతో పెళ్లి వాయిదా పడింది. ఆ తర్వాత సోషల్ మీడియాలో పలాష్ ముచ్చల్ గురించి చర్చలు జరిగాయి. ఈ మొత్తం వ్యవహారం తర్వాత స్మృతి మంధాన సోషల్ మీడియాలో మొదటి పోస్ట్ చేసింది. ఈ పోస్ట్ పెళ్లి లేదా పెళ్లి తేదీకి సంబంధించినది కాదు, టూత్‌పేస్ట్ బ్రాండ్ కోసం చేసిన ప్రమోషనల్ వీడియో. ఈ పోస్ట్ చూసిన నెటిజన్లు స్మృతి చేతి వేలికి నిశ్చితార్థపు ఉంగరం లేదని కామెంట్స్ చేస్తున్నారు. భారత మహిళా క్రికెట్ జట్టు వన్డే ప్రపంచకప్‌లో విజయం సాధించింది. దక్షిణాఫ్రికాను ఓడించి భారత మహిళా క్రికెట్ జట్టు విజయం సాధించింది. ఆ విజయానికి సంబంధించి స్మృతి పోస్ట్ చేసిన వీడియోలో తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. డిసెంబర్ 21 నుంచి డిసెంబర్ 30 వరకు భారత మహిళా క్రికెట్ జట్టు, శ్రీలంక మహిళా క్రికెట్ జట్టు మధ్య ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ జరగనుంది. ఈ సిరీస్‌లో స్మృతి మంధాన టీమ్ ఇండియా తరపున ఆడనుంది. ఆ తర్వాత జనవరిలో డబ్ల్యూపీఎల్ ప్రారంభం కానుంది. ఇందులో స్మృతి మంధాన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు నాయకత్వం వహిస్తుంది.

## సనత్ జయసూర్య వరల్డ్ రికార్డును బద్దలు కొట్టిన డి కాక్



సౌతాఫ్రికా స్టార్ బ్యాట్స్‌మెన్ క్వింటన్ డి కాక్ భారత జట్టుపై తన అద్భుతమైన రికార్డును మరోసారి నిరూపించుకున్నాడు. విశాఖపట్నంలో భారత్‌తో జరుగుతున్న మూడో వన్డే మ్యాచ్‌లో డి కాక్ కేవలం 80 బంతుల్లోనే మెరుపు సెంచరీ సాధించి తన జట్టుకు బలమైన పునాది వేశాడు. ఈ సిరీస్‌లోని తొలి రెండు మ్యాచ్‌లలో డి కాక్ పెద్దగా రాణించలేకపోయినప్పటికీ, నిర్ణయాత్మకమైన మూడో మ్యాచ్‌లో మాత్రం తనదైన శైలిలో బ్యాటింగ్ చేసి భారత బౌలర్లకు చుక్కలు చూపించాడు. భారత్‌పై వన్డేల్లో డి కాక్‌కు ఇది ఏడో సెంచరీ కావడం విశేషం. భారతదేశంపై వన్డేల్లో అత్యధిక సెంచరీలు సాధించిన రికార్డును డి కాక్ ఈ సెంచరీతో బద్దలు కొట్టాడు. గతంలో శ్రీలంక దిగ్గజ క్రికెటర్ సనత్ జయసూర్య భారత్‌పై 85 ఇన్నింగ్స్‌లలో 7 సెంచరీలు సాధించి ఈ ప్రపంచ రికార్డును కలిగి ఉన్నాడు. అయితే క్వింటన్ డి కాక్ కేవలం 24 ఇన్నింగ్స్‌లలోనే ఏకంగా ఏడు సెంచరీలు సాధించి జయసూర్య రికార్డును తుడిచిపెట్టాడు. భారత్‌తో ఆడిన తొమ్మిది సార్లు 50 లేదా అంతకంటే ఎక్కువ స్కోరు చేయగా, అందులో ఏడుసార్లు దానిని సెంచరీగా మలచడం డి కాక్ అత్యద్భుతమైన కన్వర్షన్ రేట్‌కు నిదర్శనం. ఈ మ్యాచ్‌లో భారత జట్టు కెప్టెన్ కేఎల్ రాహుల్ టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ చేయాలని నిర్ణయించుకున్నాడు. ఈ టాస్ విజయంతో, వన్డేల్లో భారత జట్టు వరుసగా 20 మ్యాచ్‌లలో టాస్ కోల్పోయిన పరంపరకు తెరపడింది. భారత జట్టు తమ తుది జట్టులో ఒక మార్పు చేసింది. వాషింగ్టన్ సుందర్ స్థానంలో యువ ఆటగాడు తిలక్ వర్మను తుది జట్టులోకి తీసుకున్నారు. అటు దక్షిణాఫ్రికా జట్టు, గాయాల కారణంగా బాధపడుతున్న నాండ్రే బర్గర్, టోనీ డి జోర్జి స్థానంలో ర్యాన్ రికెల్టన్, ఓట్నీల్ బార్ట్‌మ్యాన్‌లను టీమ్‌లోకి తీసుకుంది. ప్రస్తుతం భారత్, దక్షిణాఫ్రికా మధ్య జరుగుతున్న మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ 1-1తో సమంగా ఉంది. రాంచీలో జరిగిన తొలి వన్డేలో భారత్ 17 పరుగుల తేడాతో విజయం సాధించగా, రాయ్‌పూర్‌లో జరిగిన రెండో వన్డేలో దక్షిణాఫ్రికా నాలుగు వికెట్ల తేడాతో విజయం సాధించింది. కాబట్టి ఈ విశాఖపట్నంలో జరుగుతున్న మూడో వన్డే ఇరు జట్లకు సిరీస్ విజేతను నిర్ణయించే నిర్ణయాత్మక పోరుగా మారింది. ఈ కీలక మ్యాచ్‌లో డి కాక్ శతకం దక్షిణాఫ్రికాకు భారీ ఊరటనిచ్చింది.





## ఆర్సీబీ కొనుగోలు రేసులో అమెరికన్ బిలియనీర్!



పీఎల్‌లో అత్యంత ఆదరణ కలిగిన ఫ్రాంచైజీల్లో ఒకటైన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు వేలానికి సిద్ధమైంది. ప్రస్తుత యజమాని దయాజియో సంస్థ ఈ ఫ్రాంచైజీని విక్రయించాలని నిర్ణయించింది. ఇక ఈ ఫ్రాంచైజీని సొంతం చేసుకోడానికి పలువురు ఆసక్తి చూపుతున్నారు. ఈ రేసులో అమెరికాకు చెందిన టెక్ బిలియనీర్ సంజయ్ గోవిల్ ముందున్నారు. ఈ విక్రయ పక్రియను 2026 మార్చి 31 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ప్రముఖ మద్యం తయారీ సంస్థ దయాజియో బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్‌కు తెలియజేసింది. సంజయ్ గోవిల్ ఇప్పటికే క్రీడా రంగంలో, ముఖ్యంగా క్రికెట్‌లో అనుభవం ఉన్న వ్యక్తి. ఇంగ్లండ్‌లో జరిగే 'ది హండ్రెడ్' లీగ్‌లోని వెల్ష్ ÷ర్ ఫ్రాంచైజీకి, అమెరికా మేజర్ లీగ్ క్రికెట్ లోని వాషింగ్టన్ ఫ్రీడమ్ జట్టుకు ఆయన సహ యజమానిగా ఉన్నారు. క్రికెట్ ఫ్రాంచైజీలలో పెట్టుబడులు పెట్టి, వాటిని విజయవంతంగా నడపడంలో ఆయనకు మంచి పేరుంది. ఇప్పుడు ఆయన బృందం ఆర్‌సీబీని సొంతం చేసుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు తెలుస్తోంది. తాజా నివేదికల ప్రకారం, ఆర్‌సీబీ ఫ్రాంచైజీ విలువ దాదాపు 2 బిలియన్ డాలర్లు అంటే..సుమారు రూ.16,800 కోట్లు ఉంటుందని అంచనా. విరాట్ కోహ్లీ, ÷-లగెన్ మ్యాక్స్‌వెల్ వంటి స్టార్ ఆటగాళ్ల కారణంగా ఆర్‌సీబీకి విపరీతమైన అభిమానులు, బ్రాండ్ విలువ ఉన్నాయి. ఈ ఏడాదే తొలిసారిగా ఐపీఎల్ టైటిల్ గెలిచిన ఆర్‌సీబీ ఫ్యాన్ ఫాలోయింగ్ ను మరింత పెంచుకుంది. ఈ విక్రయ పక్రియలో భారతీయ సంస్థలతో పాటు విదేశీయులు కూడా పాల్గొనడం ఐపీఎల్ అంతర్జాతీయ ఆదరణకు నిదర్శనంగా నిలుస్తోంది.



## ఇండిగో తప్పిదంతో బీసీసీకి చిక్కులు

దేశంలోని అతిపెద్ద విమానయాన సంస్థ ఇండిగో ఇప్పటివరకు 1000 కంటే ఎక్కువ విమానాలను రద్దు చేసింది. దీని కారణంగా దేశవ్యాప్తంగా వివిధ విమానాశ్రయాల్లో ప్రయాణికులు చిక్కుకుపోయారు. ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దేశంలోని ప్రతి విమానాశ్రయంలో ప్రయాణికుల ఆగ్రహం కనిపిస్తోంది. ఈ సంక్షోభంలోకి ఇప్పుడు భారత క్రికెట్ నియంత్రణ మండలి కూడా చిక్కుకుంది. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ మ్యాచ్‌లు ఇండోర్‌లో ఆడాల్సి ఉంది. అయితే ఇండిగో విమానయాన సంక్షోభం, ప్రయాణ సమస్యల కారణంగా, భారత క్రికెట్ నియంత్రణ మండలి మొత్తం వేదికను మార్చడానికి కఠినమైన నిర్ణయం తీసుకోవలసి వచ్చింది. హోల్కర్ క్రికెట్ స్టేడియం, ఎమరాల్డ్ హైస్కూల్ మైదానంలో జరగాల్సిన ఈ మ్యాచ్‌లు ఇప్పుడు పూర్తిగా పూణెకు మార్చారు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ చివరి 12 మ్యాచ్‌లు, సూపర్ లీగ్, ఫైనల్ మ్యాచ్ డిసెంబర్ 12 నుంచి 18 వరకు ఇండోర్‌లో జరగాల్సి ఉంది. కానీ ఇండిగో విమాన సర్వీసుల్లో అంతరాయం ఏర్పడటంతో ప్రయాణ వ్యవస్థ దెబ్బతింది. మధ్యప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ రోహిత్ పండిట్ ఈ పరిస్థితిని ముందే తెలియజేశారు. ఆ తర్వాత అన్ని స్మాట్ మ్యాచ్‌లను పూణెకు మార్చాలని నిర్ణయించింది. ఈ మార్పు కారణంగా జట్లు, సహాయక సిబ్బంది. అధికారులకు కొత్త ప్రయాణ ప్రణాళికను రూపొందించాల్సి ఉంటుంది. అయితే, వేదిక లభ్యత, ప్రయాణంలో తక్కువ అడ్డంకులు ఉన్నందున పూణె అత్యంత అనుకూలమైన ఎంపికగా మారింది. వేదిక మారిన తర్వాత అనేక లాజిస్టిక్ సమస్యలను ఎదుర్కొంటోంది. అహ్మదాబాద్, కోల్‌కతా, లక్నో, హైదరాబాద్ వంటి నాలుగు గ్రూప్-స్టేజ్ నగరాల నుంచి ఆటగాళ్ళు, కోచ్‌లు, అంపైర్లు, అధికారులను పూణెకు తీసుకురావాలి. అదే సమయంలో, దేశంలో ఇతర దేశీయ పోటీలు కూడా జరుగుతున్నాయి. అహ్మదాబాద్‌లో మహిళల అండర్-23 టీ20 ట్రోఫీ, పురుషుల అండర్-19 కూచ్ బిహార్ ట్రోఫీ. ఈ పోటీల కోసం జట్లు, అధికారుల నిరంతర ప్రయాణం అవసరం. ఇండిగో సంక్షోభం కొనసాగితే, ఎనిమిది జట్లతోపాటు అంపైర్లు, అధికారులను సకాలంలో పూణెకు చేర్చడం ఒక పెద్ద సవాలుగా మారుతుంది. ఈ ప్రయాణ సంక్షోభాన్ని ఎలా నిర్వహిస్తుందో ఇప్పుడు అందరి దృష్టి. చాలా తక్కువ సమయంలో అన్ని జట్లను సురక్షితంగా, సులభంగా , ప్రణాళికాబద్ధంగా పూణెకు తరలించడం బోర్డుకు పెద్ద పరీక్షగా ఉంటుంది. రాబోయే కొన్ని రోజులు భారతీయ దేశీయ క్రికెట్‌కు అతిపెద్ద పరీక్షగా మారవచ్చు.



# రూ.42 వేల కోట్లపై కీలక అప్డేట్..

**బ్యాంకుల్లో మూలుగుతోన్న అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లపై కీలక ప్రకటన చేసింది**



బ్యాంకుల్లో ఎవరూ క్లెయిమ్ చేయని డిపాజిట్లు ఏకంగా రూ.42 వేల కోట్లకుపైగా ఉన్నాయి. వీటిని సంబంధించిన కీలక అప్డేట్ ఇచ్చింది ఆర్‌బీఐ. అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లను అందించేందుకు ఏర్పాటు చేసిన పోర్టల్ పరిధిలోకి 30 బ్యాంకులు వచ్చినట్లు తెలిపింది. ఇకపై ఈజీగా తమకు సంబంధించిన డిపాజిట్లను తనిఖీ చేసుకోవచ్చు.
బ్యాంకుల్లో మూలుగుతోన్న రూ.42 వేల కోట్లకుపైగా అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లపై కీలక ప్రకటన చేసింది రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉద్గమ్ పోర్టల్ ద్వారా తమకు సంబంధించిన అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లు లేదా అకౌంట్ల వివరాలను తనిఖీ చేసుకునేందుకు 30 బ్యాంకులు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపింది. అంటే ఈ ఉద్గమ్ పోర్టల్ లోకి 30 బ్యాంకులు చేరినట్లు వెల్లడించింది. అలాగే మిగిలిన బ్యాంకులు సైతం త్వరలోనే ఉద్గమ్ పోర్టల్ పరిధిలోకి వస్తాయని, ఆ ప్రాసెస్ కొనసాగుతు న్నట్లు తెలిపింది.
ఎవరూ క్లెయిమ్ చేయని డిపాజిట్లకు సంబంధించిన వివరాలను తెలుసుకునేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈ ఆన్‌లైన్ పోర్టల్ ఉద్గమ్ ని తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లు లేదా ఖాతాలు అనేవి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెందిన డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవార్నెస్‌లో భాగం. మీకు సంబంధించిన అకౌంట్లు, డిపాజిట్లు ఏమైనా ఉంటే మీరు ఉద్గమ్ పోర్టల్‌లో రిజిస్టర్ అయి తనిఖీ చేయవచ్చు. ఏవైనా డిపాజిట్లు ఉన్నట్లు గుర్తిస్తే వాటిని మీరు క్లెయిమ్ చేసుకునేందుకు వీలుంటుంది. 'మార్చి 4, 2024 నాటికి మొత్తం 30 బ్యాంకులు ఉద్గమ్ పోర్టల్ లోకి వచ్చాయి. ఆర్‌బీఐ డీఈఏ ఫండ్ లోని ఈ అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్ల మొత్తంలో ఈ బ్యాంకుల్లోనే 90 శాతంగా ఉన్నాయి.' అని తెలిపింది సెంట్రల్ బ్యాంక్. ఈ మేరకు ఉద్గమ్ పోర్టల్‌లో తరుచూ అడిగే ప్రశ్నలకు సమాధానాలు అందించింది. ఉద్గమ్ పోర్టల్‌లో తమకు సంబంధించిన అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్ల వివరాలు తెలుసుకోవాలంటే ముందుగా యూజర్లు తమ పేరు, మొబైల్ నంబర్ సాయంతో రిజిస్టర్ చేసుకోవాల్సి ఉంటుంది. అయితే, ఈ పోర్టల్ కేవలం వివిధ బ్యాంకుల్లోని అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లకు సంబంధించిన వివరాలను తనిఖీ చేసేందుకు మాత్రమే ఉపయోగపడుతుంది. అలాగే వివిధ బ్యాంకులకు సంబంధించిన క్లెయిమ్ సెటిల్మెంట్ ప్రాసెస్ సంబంధించి సమాచారం మాత్రమే అందిస్తుంది. అంటే ఈ పోర్టల్ ద్వారా తమకు సంబంధించిన అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లను క్లెయిమ్ చేసుకునేందుకు అవకాశం లేదు. మీరు సదరు బ్యాంకుకు వెళ్లి క్లెయిమ్ చేసుకోవాల్సి ఉంటుంది.
మరోవైపు.. 2023, మార్చి 31 నాటికి దేశంలోని వివిధ బ్యాంకుల్లో ఎవరూ క్లెయిమ్ చేయని డిపాజిట్ల విలువ రూ.42,270 కోట్లకు చేరినట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెల్లడించింది. వార్షిక ప్రాతిపదికన చూసుకుంటే ఈ డిపాజిట్లు 28 శాతం పెరిగాయి. 2021-22 ఆర్థిక ఏడాదిలో ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బ్యాంకుల వద్ద అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లు రూ.32,934 కోట్లు ఉండేవి. 2022-23 ఏడాదిలో ప్రభుత్వ రంగ బ్యాంకుల వద్దే రూ.36,185 కోట్లు ఉండగా.. ప్రైవేట్ బ్యాంకుల్లో రూ.6,087 కోట్లు ఉన్నాయి. సాధారణంగా 10 ఏళ్లు లేదా అంత కంటే ఎక్కువ కాలం పాటు క్లెయిమ్ చేయని డిపాజిట్లను బ్యాంకులు, రిజర్వ్ బ్యాంకుకు చెందిన డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్‌నెస్ నిధికి బదిలీ చేస్తాయి.

# అక్కడ సీక్రెట్ బంకర్ నిర్మించుకుంటున్న మార్క్ జుకర్‌బర్గ్..



ప్రపంచంలోనే అత్యంత కుబేరుల్లో ఒకరైన మెటా సీఈఓ మార్క్ జుకర్‌బెర్గ్.. హవాయి దీవుల్లో పెద్ద మొత్తంలో భూమి కొనుగోలు చేశారట. అక్కడే ఒక విలాసవంతమైన ఎస్టేట్ నిర్మించుకునే పనిలో ఉన్నట్లు తెలుస్తోంది. దీని కోసం ఏకంగా 260 మిలియన్ డాలర్లు ఖర్చు పెడుతున్నట్లు సమాచారం.
ఫేస్‌బుక్ మాతృసంస్థ మెటా ఫౌండర్ మార్క్ జుకర్‌బర్గ్ ఇప్పుడు ప్రపంచంలోని కుబేరుల్లో టాప్-10లో ఉటారు. ఈయన ఇప్పుడు హవాయి ద్వీపాల్లోని కవాయిలో కొంత భూమి కొనుగోలు చేసేందుకు కొన్నేళ్లుగా ప్రయత్నాలు చేసినట్లు తెలుస్తోంది. అక్కడే ఇప్పుడు విలాసవంత ఎస్టేట్‌ను నిర్మించుకుంటున్నట్లు సమాచారం. దీంట్లోనే ఒక రహస్య బంకర్ ఏర్పాటు చేసుకుంటున్నట్లు ఇప్పటికే అంతర్జాతీయ మీడియాల్లో కథనాలు వస్తున్నాయి. హవాయి ద్వీపాల్లోని కవాయి ప్రాంతంలో దాదాపు 1400 ఎకరాల భూమిని మార్క్ జుకర్‌బర్గ్ కొనుగోలు చేశారట. దీంట్లో ఏకంగా 5 వేల చదరపు అడుగుల్లో బంకర్ నిర్మిస్తున్నారు. బంకర్‌లోనే విద్యుత్, ఆహారం వంటి సదుపాయాలు ఉండేలా ఏర్పాట్లు చేసుకుంటున్నారు మార్క్. దీని కోసం 260 మిలియన్ డాలర్ల వరకు ఖర్చు పెడుతున్నట్లుగా తెలుస్తోంది. ఇది భారత కరెన్సీలో దాదాపు రూ. 2 వేల కోట్లకుపైనే ఉంటుందంట. అయితే దీనిపై ఇప్పటివరకు మార్క్ జుకర్‌బర్గ్ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. ఈ ప్రాజెక్ట్ విషయాలు ఎక్కడా బయటికి రాకుండా జుకర్‌బర్గ్ జాగ్రత్త పడుతున్నట్లుగా తెలిసింది. దీనికి సంబంధించిన వివరాల్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన చాలా మంది సహచరుల్ని ప్రాజెక్ట్ నుంచి తప్పించినట్లు అక్కడ పనిచేస్తున్న కార్మికులు చెప్పారట. ఆ ప్రాజెక్ట్ వివరాల్ని బయటకు వెల్లడిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించగా.. అక్కడ ఫొటోలు తీసుకునేందుకు కూడా కార్మికులు భయపడుతున్నారట. కవాయి దీవుల జనాభా దాదాపు 73 వేలుగా ఉంది. స్వర్గాన్ని తలపించే ఈ ప్రాంతాన్ని ది గార్డెన్ ఐల్‌గా చెబుతుం టారు. ప్రపంచవ్యాప్తంగా సంపన్నులకు ఈ ప్రాంతం వేదికగా నిలుస్తుంటుంది. పైరేట్స్ ఆఫ్ ది కరేబియన్, జురాసిక్ పార్క్ వంటి చాలా హాలీవుడ్ సినిమాల్ని ఇక్కడే తీశారు. 2014 ఆగస్టులోనే జుకర్‌బర్గ్ ఈ ప్రాంతంలో భూమి కొనుగోలు చేసినట్లు వార్తా కథనాలు వెల్లడించాయి. 2016 క్రిస్మస్ హాలిడే నేపథ్యంలో కవాయి దీవుల్లో మార్క్ పర్యటించి.. కుటుంబంతో కలిసి దిగిన కొన్ని ఫొటోల్ని కూడా పోస్ట్ చేసినట్లు మీడియా కథనాల్లో వచ్చాయి.

# వరుసగా 3 రోజులు బ్యాంకులు బంద్..




మీకు బ్యాంకులో ఏదైనా పని ఉందా? అయితే వీకెండ్ వరకు ఆగకండి. ముందే చూస్కుంటే బెటర్. ఎందుకంటే వరుసగా రెండు వారాంతాలు బ్యాంకులకు వరుసగా 3 రోజుల చొప్పున సెలవులు వస్తున్నాయి. ఇప్పుడు మార్చి 8 నుంచి 10 వరకు బ్యాంకులకు సెలవు ఉంది. ఈ నెలలో మొత్తం వేర్వేరు ప్రాంతాల్ని బట్టి 14 రోజులు బ్యాంకులకు హాలిడే ఉంది.
బ్యాంక్ కస్టమర్లకు అలర్ట్. వరుసగా 3 రోజులు బ్యాంకులకు సెలవు ఉంది. మహాశివరాత్రి సందర్భంగా మార్చి 8న (శుక్రవారం) బ్యాంక్ హాలిడేగా నిర్ణయించింది రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా. దేశంలో చాలా ప్రాంతాల్లో ఈ రోజున సెలవు ఉంది. మార్చి నెలకు సంబంధించి ఆర్‌బీఐ క్యాలెండర్ ప్రకారం మొత్తం 14 రోజులు బ్యాంక్ సెలవులు ఉన్నాయి. వీటిల్లో రెండో, నాలుగో శనివారాలు, ఆదివారాలు కూడా ఉండటం గమనించొచ్చు. అయితే ఇక్కడ విశేషం ఏంటంటే.. రెండు లాంగ్ హాలిడే వీకెండ్స్ ఉన్నాయి. అంటే 3 రోజుల చొప్పున రెండుసార్లు సెలవులు ఉన్నాయి. ఇప్పుడు మార్చి 8న మహాశివరాత్రి సెలవు కాగా.. మార్చి 9న రెండో శనివారం, మార్చి 10న ఆదివారం ఉంది. అంటే ఈ 3 రోజుల పాటు బ్యాంకులకు హాలిడే ఉండటంతో ఏదైనా పని చూసుకోవాలంటే ఈ రెండు రోజుల్లోనే చూసుకోవడం బెటర్. ఉద్యోగాలు చేసే వారికి సెలవులు దొరకడం కష్టం. అందుకే బ్యాంకులో ఏదైనా పని ఉంటే దానికి తగ్గట్లుగా షెడ్యూల్ చేసుకొని వెళ్లాల్సి ఉంటుంది. తీరా అక్కడికి వెళ్లాక బ్యాంక్ క్లోజ్ ఉంటే సమయం వృథా అవుతుంది. పని ఆలస్యం అవుతుంది. అందుకే బ్యాంకులు ఎప్పుడెప్పుడు పనిచేస్తున్నాయి.. హాలిడేస్ ఎప్పుడు ఉన్నాయి అనేది ముందుగానే తెలుసుకోవాలి.
మహాశివరాత్రి సందర్భంగా మార్చి 8న తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సహా గుజరాత్, మహారాష్ట్ర, కర్ణాటక, మధ్యప్రదేశ్, ఒడిశా, చండీగఢ్, ఉత్తరాఖండ్, జమ్మూ- శ్రీనగర్, కేరళ, ఉత్తర్‌ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఝూర?ండ్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో బ్యాంకులకు హాలిడే ఉంది. తర్వాత మళ్లీ మార్చి 25న బ్యాంకులకు హోలీ సందర్భంగా పలు రాష్ట్రాల్లో సెలవు ఉండగా.. అంతకుముందు రెండు రోజులు అంటే మార్చి 23న నాలుగో శనివారం, మార్చి 24న ఆదివారం హాలిడే ఉంది. ఇక్కడ కూడా లాంగ్ హాలిడే వీకెండ్ వచ్చిందన్నమాట. బ్యాంకులకు సెలవుల్ని ఆర్బీఐ జాతీయ సెలవులు, ప్రాంతీయ సెలవులు, రెండో నాలుగో శనివారాలు, ఆదివారాలు ఇలా అన్నింటినీ పరిగణనలోకి తీసుకొని నిర్ణయిస్తుంటుంది.

# ట్యాక్స్ పేయర్స్‌కి గుడ్‌న్యూస్..

పెండింగ్ రిఫండ్స్ కోసం ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న పన్ను చెల్లింపుదారులకు అదిరే శుభవార్త అందించింది ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్. పెండింగ్ రిటర్న్స్ ప్రాసెసింగ్ పూర్తి చేసి రిఫండ్స్ రిలీజ్ చేస్తామని వెల్లడించింది. అందుకు డెడ్‌లైన్ ఫిక్స్ చేసింది. అర్హులైన వారికి ఇ-మెయిల్స్ పంపిస్తోంది. మరి మీకు వస్తుందమే చెక్ చేసుకోండి. పన్ను చెల్లింపుదారులకు అదిరే శుభవార్త. ఆర్థిక ఏడాది 2020-21 (అసెస్మెంట్ ఇయర్ 2021-22)కు సంబంధించిన ఆదాయపు పన్ను రిఫండ్ కోసం ఎదురుచూస్తున్న వారికి తీపికబురు అందించింది ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్. ఈ మేరకు మార్చి 1,2024 రోజునే ఆదేశాలు జారీ చేసింది సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ ట్యాక్సెస్. పెండింగ్ రిఫండ్స్ కోసం చూస్తున్న ట్యాక్స్ పేయర్స్ కి ఆదాయపు ట్యాక్స్ రిఫండ్ ఏప్రిల్ 30, 2024 నాటికి అందజేయనున్నట్లు వెల్లడించింది. ఎవరైతే చాలా రోజులుగా ఆయా పెండింగ్ రిఫండ్ కోసం చూస్తున్నారో వారికి మెయిల్స్ పంపిస్తోంది ఐటీశాఖ. వారు తమ స్టేటస్ తెలుసుకునేందుకు ఇమెయిల్స్ చెక్ చేసుకోవచ్చని తెలిపింది. అలాగే ఏదైనా రిఫండ్ చెల్లించే అవకాశం ఉన్న వారికి సమాచార నోటీసులు పంపించే అవకాశం ఉందని, ఎప్పటికప్పుడు ఇ-మెయిల్స్ చెక్ చేసుకుంటూ ఉండాలని తెలిపింది. సెంట్రలైజ్డ్ ప్రాసెసింగ్ సెంటర్ ఐటీఆర్స్ ని నిర్ణీత సమయంలోపు ప్రాసింగ్ చేసిన తర్వాత వాటికి సంబంధించి ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 143(1) ప్రకారం ట్యాక్స్ పేయర్స్‌కి సమాచార నోటీసులు జారీ చేస్తారు. ఇలాంటి సమాచార నోటీసులు అందినట్లయితే వారి ఐటీఆర్ విజయవంతంగా ప్రాసెసింగ్ పూర్తయిందని అర్థం. ఏదైనా రిఫండ్ అమౌంట్ రావాల్సి ఉంటే అది బ్యాంక్ ఖాతాలో జమ అవుతుంది. అయితే, చాలా మంది పన్ను చెల్లింపుదారులు ఆర్థిక ఏడాది 2020-21కి సంబంధించిన ఐటీ రిటర్న్స్ ప్రాసెసింగ్ కోసం వేచి చూస్తున్నారు. ఆ ఆర్థిక ఏడాదికి సంబంధించిన ఐటీఆర్ ప్రాసెసింగ్ లో జాప్యం జరిగిన వాటికి ఇప్పుడు మోక్షం లక్షించనుంది. సాంకేతిక సమస్యలు, ఇతర కారణాల వల్ల అసెస్మెంట్ ఇయర్ 2021-22కి సంబంధించిన కొన్ని ఐటీ రిటర్న్స్ ని ప్రాసెసింగ్ చేయలేదని గతంలోనే ఐటీ శాఖ తెలిపింది. సెక్షన్ 143 (1)లోని సబ్ సెక్షన్ (1) ప్రకారం వాటి ప్రాసెసింగ్ నిలిపివేసినట్లు తెలిపింది. దీని కారణంగా సరైన సమయానికి ఐటీ రిటర్న్స్ దాఖలు చేసిన వారికి సైతం రిఫండ్స్ అందలేదు. అయితే, ఇప్పుడు వాటి ప్రాసెసింగ్ కి డెడ్‌లైన్ ఫిక్స్ చేసింది ఐటీ శాఖ. ఏప్రిల్ 30 లోపు ప్రాసెస్ పూర్తి చేయనున్నట్లు మార్చి 1, 2024 రోజున ప్రకటన చేసింది.

# మరోసారి అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో తలపడనున్న జో బైడెన్, డొనాల్డ్ ట్రంప్



అమెరికా ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్. బైడెన్ కంటే ముందు డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడిగా ఉన్నారు. అయితే గత అమెరికా ఎన్నికల్లో బైడెన్, ట్రంప్ తలపడగా.. ట్రంప్‌పై బైడెన్ విజయం సాధించి అమెరికా అధ్యక్షుడు అయ్యారు. అయితే వచ్చే ఎన్నికల్లో కూడా బైడెన్, ట్రంప్ మరోసారి ప్రత్యర్థులుగా పోటీ చేసేందుకు సిద్ధం అయ్యారు. ఇప్పటికే జరుగుతున్న రిపబ్లికన్ పార్టీ ప్రైమరీ ఎన్నికల్లో దూసుకుపోతున్న డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ముందువరుసలో ఉన్నారు. మరోవైపు.. డెమోక్రటిక్ పార్టీ తరఫున మరోసారి జో బైడెన్ బరిలోకి దిగేందుకు సిద్ధం అవుతున్నారు. అమెరికాలో మరికొన్ని రోజుల్లో అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలోనే రిపబ్లికన్ పార్టీ తరఫున అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ ముందున్నారు. మంగళవారం ఒకేసారి 16 రాష్ట్రాల్లో జరిగిన ప్రైమరీ ఎన్నికల్లో మరింత ముందుకు దూసుకెళ్లిన డొనాల్డ్ ట్రంప్.. అధ్యక్ష ఎన్నికల అభ్యర్థిత్వాన్ని మరింత పదిలం చేసుకున్నారు. ఇక డెమోక్రటికన్న తరఫున మరోసారి జో బైడెన్.. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేయాలని భావిస్తున్నారు. అయితే ఇది తేలాలంటే డొనాల్డ్ ట్రంప్ ఈ నెల 12 వ తేదీ వరకు వేచి ఉండాల్సింది. అటు జో బైడెన్ ఈ నెల 19 వ తేదీ వరకు ఆగాల్సిందే. అప్పటికి అమెరికా అధ్యక్ష ఎన్నికల బరిలో రిపబ్లికన్, డెమోక్రటిక్ పార్టీల తరఫున పోటీ చేసే అభ్యర్థులు ఎవరో తేలిపోనుంది.
అయితే 2020 అమెరికా అధ్యక్ష ఎన్నికల లాగానే ఈసారి కూడా మళ్లీ డొనాల్డ్ ట్రంప్, జో బైడెన్.. రిపబ్లికన్, డెమోక్రటిక్ పార్టీల తరఫున పోటీలో ఉండే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని.. విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలోనే మంగళవారం జరిగిన ప్రైమరీ ఎన్నికలతో ఇది మరింత స్పష్టం అయింది. అయితే ఇందులో ఎవరు విజయం సాధించినా.. ఆయా పార్టీల ప్రధాన అభ్యర్థులకు సంఖ్యాబలం దృష్ట్యా ఇవి ఎంతో కీలకంగా మారనున్నాయి. అధ్యక్ష పదవికి అభ్యర్థులకు మద్దతు తెలపడంతోపాటు ఉత్తర కరోలినా, కాలిఫోర్నియా వంటి ప్రాంతాల్లో ఎవరిని గవర్నర్లుగా నియమించాలి అనేది కూడా ఈ ఫలితాలే నిర్ణయించనున్నాయి. అయితే జో బైడెన్, డొనాల్డ్ ట్రంప్ మరోసారి 2024 ఎన్నికల్లో తుది పోటీ దారులుగా ఉండటం అమెరికా ఓటర్లకు నచ్చడం లేదని తెలుస్తోంది. కానీ ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే అదే నిజం అయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయి. బైడెన్, ట్రంప్‌ల గురించి ఏపీ-ఎన్‌వోఆర్‌సీ ప్రజా వ్యవహారాల పరిశోధన కేంద్రం నిర్వహించిన ఓ సర్వేలో సంచలన విషయాలు వెల్లడి అయ్యాయి. వీరిద్దరిలో ఎవరికీ తగినంత మానసిక దృఢత్వం లేదని అమెరికా ప్రజల్లో ఎక్కువమంది భావిస్తున్నట్లు ఈ సర్వేలో బయటపడింది.
మరోవైపు.. ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ గురువారం అమెరికా ప్రజలను ఉద్దేశించి కీలక ప్రసంగం చేయనున్నారు. ఆ తర్వాత అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ప్రభావం చూపే కీలక రాష్ట్రాలైన పెన్సిల్వేనియా, జార్జియాల్లో నిర్వహించనున్న ఎన్నికల ప్రచారంలో బైడెన్ పాల్గొనున్నారు. అమెరికాలో రికార్డు స్థాయిలో ఉద్యోగాల కల్పన, జీతాల పెంపు, డ్రగ్స్ వినియోగం తగ్గేలా చూడడం వంటి వాటిని తన విజయాలుగా అమెరికా ప్రజలకు జో బైడెన్ వివరించనున్నారు.
ఇక రిపబ్లికన్ పార్టీ తరఫున అమెరికా అధ్యక్ష అభ్యర్థిత్వానికి పోటీ పడుతున్న డొనాల్డ్ ట్రంప్.. అమెరికా ఫస్ట్ నినాదాన్ని అందుకున్నారు. అమెరికాను మళ్లీ గొప్పదేశంగా చేద్దాం అనే నినాదంతోనే ఈసారి కూడా ట్రంప్ వినిపించనున్నారు. అయితే ట్రంప్ చేస్తున్న ప్రచారానికి బదులుగా బైడెన్ ప్రచారం ఉంటుందని వైట్‌హౌస్ అధికార ప్రతినిధి ఒకరు తెలిపారు. మరోవైపు.. ఇప్పటికే రిపబ్లికన్ పార్టీ తరఫున అప్రతిహత విజయాలతో దూసుకెళ్తూ.. అధ్యక్ష అభ్యర్థిత్వం కోసం ముందు వరుసలో ఉన్న డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే 12 మందికిపైగా పైగా ప్రధాన పోటీదారులను ఓడించి విజయానికి మరింత దగ్గరయ్యారు. ఇక రిపబ్లికన్ పార్టీ తరఫున అభ్యర్థిత్వానికి పోటీ పడుతున్న నిక్కీ హేలీ ఒక్కరే మిగిలారు. నార్త్ కరోలినా రిపబ్లికన్ కాకస్‌లలో జరిగిన ఎన్నికల్లోనూ ట్రంప్ గెలుపొందారు.

**రిపబ్లికన్, డెమోక్రటిక్ పార్టీల తరఫున పోటీలో ఉండే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని.. విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలోనే మంగళవారం జరిగిన ప్రైమరీ ఎన్నికలతో ఇది మరింత స్పష్టం అయింది. అయితే ఇందులో ఎవరు విజయం సాధించినా.. ఆయా పార్టీల ప్రధాన అభ్యర్థులకు సంఖ్యాబలం దృష్ట్యా ఇవి ఎంతో కీలకంగా మారనున్నాయి.**

# 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారంతో పప్పు.. రెస్టారెంట్‌లో సరికొత్త వంటకం

బంగారం ఎక్కువగా ఉన్న వారిని సాధారణంగా ఏం అంటారు. అంత బంగారం ఎందుకు దాన్ని ఏమైనా తింటారా అని సరదాగా ఆటపట్టిస్తూ ఉంటారు. అయితే ఇది ఇప్పటివరకు కేవలం సామెతగానే ఉన్నా.. ఒక రెస్టారెంట్ మాత్రం సీరియస్‌గా తీసుకుంది. ఏకంగా బంగారంతో కర్రీలు ట్రై చేసింది. బంగారంతో దాల్ కర్రీ వండి ప్రస్తుతం సంచలనం సృష్టించింది. ఇంతకీ ఈ గోల్డెన్ దాల్ కర్రీ ఎలా ఉంటుంది. దాన్ని ఎలా తయారు చేస్తారు. ఆ కర్రీని ఎవరు తయారు చేశారు అనే విషయాలు ఈ స్టోరీలో తెలుసుకుందాం.
రెస్టారెంట్లలో చెఫ్‌లు రోజు రోజుకూ రకరకాల వంటకాలు తయారు చేస్తూ ఉంటారు. ఆ వంటకాలను స్పెషల్ డిష్‌లుగా ప్రచారం చేస్తే.. వాటిని తినడానికి జనం ఎగబడిపోతూ ఉంటారు. తాజాగా 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారంతో చేసిన దాల్ ఫ్రై తయారీకి సంబంధఇంచిన ఓ వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్‌గా మారింది. బంగారంతో పప్పు కర్రీని వండడం చూసి నెటిజన్లు అవాక్కవుతున్నారు. దీనికి దాల్ కష్కన్ అని పేరు పెట్టారు. దుబాయ్ ఫెస్టివ్ సిటీ మాల్‌లో చెప్ రణ్ వీర్ బ్రార్.. ఈ దాల్ కష్కన్‌ను తయారు చేశారు. అయితే ఇలాంటి వంటకాలతో ఏంటి ఉపయోగం అంటూ నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. ఇక ఈ దాల్ కష్కన్‌కు సంబంధించిన వీడియోను ఇన్‌స్టాగ్రామ్‌లో 'స్ట్రీట్ ఫుడ్ రిసిప్' అనే అకౌంట్ నుంచి పోస్ట్ చేశారు. దుబాయ్ ఫెస్టివ్ సిటీ మాల్‌లో చెఫ్ రణ్‌వీర్ బ్రార్ తయారు చేశారని.. దానికి 24 క్యారెట్ గోల్డెన్ తడ్కే వాలీ దాల్ అని క్యాప్షన్ కూడా ఇచ్చారు. ఇక ఈ దాల్ కష్కన్ ధర 58 దిర్హామ్‌లు అంటే భారత కరెన్సీలో సుమారు రూ.1300 ఉంటుందని తెలిపారు. ఇక ఈ దాల్ కష్కన్



తయారీలో నూనెను వాడలేదు. ఆ స్థానంలో బంగారం పూతను ఉపయోగించారు. అయితే ఈ దాల్ కష్న్ తయారీకి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్‌గా మారుతుండటంతో నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. బంగారంతో తయారు చేసిన దాల్ కర్రీ శరీరంలో ఎలా వెళ్తుందని.. ప్రశ్నిస్తున్నారు. ఇక మరికొందరు నెటిజన్లు.. ఈ దాల్ కర్రీని తినాలా లేక భద్రంగా దాచుకోవాలా అని అడుగుతున్నారు. వెల్‌కమ్ టు హెవీ మెటల్ పాయిజన్ అంటూ మరొకరు కామెంట్ చేశారు. రేడియం కా తడ్కా ప్రయత్నించండి అని మరొకరు ట్వీట్ చేశారు. ప్రజలు రోజు రోజుకూ పిచ్చివాళ్లు అయిపోతున్నారన మరో నెటిజన్ ఫైర్ అయ్యాడు. ఇక దుబాయ్‌లో ఆహార పదార్థాల్లో బంగారాన్ని కలిపి వండడం చాలా సర్వసాధారణం. ఐస్‌క్రీమ్‌ల నుంచి చాక్లెట్ల వరకు.. అన్ని రకాల ఆహార పదార్థాల్లో బంగారం పొడిలా చేసి ఉపయోగిస్తారు. హార్డ్ రాక్ కేఫ్‌లో బంగారు బర్గర్‌లను తయారు చేస్తారు. ఆ కేఫ్‌లో స్టీక్ ప్యాటీ అనే బర్గర్‌ను 24 క్యారెట్ల బంగారంతో తయారు చేస్తారు. ఇక స్కూపీ అనే మరో రెస్టారెంట్‌లో బంగారంతో తయారు చేసిన బ్లాక్ చార్‌కోల్ ఐస్‌క్రీమ్ దొరుకుతుంది. ఈ ఐస్‌క్రీమ్ ధర 3 వేల దిర్హామ్‌లు అంటే భారత కరెన్సీలో అక్షరాలా రూ.67715 ఉంటుంది. ఇక సాప్నా ఎడ్డార్ రెస్టారెంట్‌లో బంగారు ట్రే, బంగారు స్పూన్, గోల్డెన్ బోన్ చైనా కప్‌పై 24 క్యారెట్ల బంగారంతో కాఫీ తయారు చేస్తారు.

# విమానం వదిలేసి డెలివరీ చేసిన పైలట్.. చివరికి ఏం జరిగిందంటే?

విమానంలో ప్రయాణించే ప్రయాణికులకు.. ప్రయాణం మధ్యలో అస్వస్థత, అనారోగ్యం రావడం జరుగుతూనే ఉంటాయి. అలాంటి సమయంలో విమానంలో ఉండే సిబ్బంది వారికి చికిత్స అందిస్తూ ఉంటారు. ఇంకా ఏవైనా పెద్ద ఆరోగ్య సమస్యలు ఎదురైతే అత్యవసర ల్యాండింగ్ చేసి వారిని హాస్పిటల్‌కు తరలిస్తారు. కానీ తాజాగా ఓ విమానంలో ప్రయాణిస్తున్న గర్భిణీకి పురిటి నొప్పులు రావడంతో పైలట్ వచ్చి డెలివరీ చేయడం ప్రస్తుతం సంచలనంగా మారింది. ఇంతకీ ఈ సంఘటన ఎక్కడ జరిగింది. డెలివరీ తర్వాత ఆ తల్లీబిడ్డలు ఎలా ఉన్నారు. అసలు ఆ పైలట్ డెలివరీ ఎలా చేశారు. విమానం గాల్లో ఉండగా అనారోగ్య సమస్యలు తలెత్తడం, హెల్త్ ఎమర్జెన్సీ రావడం మనం ఇప్పటివరకు ఎన్నోసార్లు చూశాం. అలాంటి సమయంలో ఆ విమానంలో ఉన్న ప్రయాణికుల్లో ఎవరైనా డాక్టర్లు ఉంటే ప్రథమ చికిత్స చేసి వారి ప్రాణాలు కాపాడిన సంఘటనలు చాలానే ఉన్నాయి. డాక్టర్లు ఎవరూ లేకపోతే ఆ విమానాన్ని దగ్గర్లో ఉన్న ఎయిర్‌పోర్టుల్లో ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేసి.. వారిని హుటాహుటిన ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తూ ఉంటారు. అయితే తాజాగా విమానంలో ప్రయాణిస్తున్న ఓ ప్రయాణికురాలికి ఆ విమానం గాల్లో ఉండగా.. పురిటి నొప్పులు వచ్చాయి. దీంతో ఆ విమానాన్ని నడుపుతున్న పైలట్ రంగంలోకి దిగాడు. ఆ మహిళకు ప్రసవం చేసి బిడ్డను బయటికి తీశాడు. దీంతో ఆ విమానంలో ప్రయాణిస్తున్న ప్రయాణికులు అంతా ఆ పైలట్ చేసిన పనికి ప్రశంసల జల్లు కురిపించారు. పురిటి నొప్పులతో బాధపడుతున్న ఓ మహిళకు విమానంలోనే ఓ పైలట్ సక్సెస్‌ఫుల్‌గా డెలివరీ చేసి.. తల్లీబిడ్డలను కాపాడాడు. తైవాన్ నుంచి బ్యాంకాక్‌కు బయల్దేరిన వీట్‌జెట్‌కు చెందిన ఒక విమానంలో ఈ సంఘటన చోటు చేసుకుంది. ఆ విమానం గాల్లోకి ఎగిరిన కొద్ది సేపటికి అందులో ప్రయాణిస్తున్న ఓ గర్భిణీకి నొప్పులు ప్రారంభం అయ్యాయి. ఆ తర్వాత ఆ పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో బాత్‌రూంకు వెళ్లింది. అయితే ఆమె పరిస్థితిని చూసిన విమాన సిబ్బంది.. విషయాన్ని ఆ విమానం పైలట్ అయిన జాకరిన్‌కు తెలిపారు. అయితే ఆ విమానం ల్యాండింగ్ కావడానికి సమయం ఉండటం, ఆ విమానంలో ఎవరూ డాక్టర్లు అందుబాటు లో ఉండకపోవడంతో వెంటనే ఆ విమానం నడిపే బాధ్యతను జాకరిన్ తన కో-పైలట్‌కు అప్పగించాడు. వెంటనే తనకు తెలిసిన డాక్టర్లకు ఫోన్ చేసిన జాకరిన్.. గర్భిణీ పరిస్థితిని వారికి వివరించాడు. ఈ క్రమంలోనే వారు ఇచ్చిన సూచనలతో ఈ మహిళకు ప్రసవం చేయడం ప్రారంభించాడు. ఆ డాక్టర్లు చెప్పిన సూచనలు, విమా నంలో ఉన్న ఇతర ప్రయాణికుల సహాయంతో ఆ మహిళకు విజయవంతంగా ప్రసవం చేసి.. మగబిడ్డను బయటికి తీశాడు. దీంతో ఆ విమానంలో ఉన్న ప్రయాణికులు అంతా జాకరిన్ చూపించిన సమయ స్ఫూర్తికి ప్రశంసలు కురిపించారు. ఇక విమానం బ్యాంకాక్‌కు చేరుకోగానే.. ఆ తల్లీబిడ్డను ఆస్పత్రికి తరలిం చి తర్వాతి చికిత్స అందించారు. ప్రస్తుతం వారిద్దరూ సురక్షితంగా ఉన్నారని డాక్టర్లు తెలిపారు. ఇక ఆ విమానం గాల్లో ఉండగా.. జన్మించిన మగ శిశువుకు 'స్కై బేబీ' అని పేరు కూడా పెట్టారు. ఈ విషయాన్ని జాకరిన్ స్వయంగా సోషల్ మీడియా వేదికగా వెల్లడిం చాడు. తాను 18 ఏళ్లుగా పైలట్‌గా విధులు నిర్వర్తి స్తున్నా.. ఎప్పుడూ ఇలాంటి సంఘటనలు ఎదురుకా లేదని తెలిపాడు. అయినప్పటికీ డాక్టర్ల సహాయంతో ఆ మహిళకు సక్సెస్‌ఫుల్‌గా డెలివరీ చేసినట్లు చెప్పాజు. 2020 లో ఇంటర్నేషనల్ సొసైటీ ఆఫ్ ట్రావెల్ మెడిసిన్ నిర్వహించిన ఓ అధ్యయనం ప్రకారం.. 1929 నుంచి 2018 మధ్య విమానాల్లో ఇలాంటి డెలివరీ ఘటనలు జరిగాయి. అందులో మొత్తం 74 మంది చిన్నారులు జన్మించగా.. వారిలో 71 మంది సురక్షితంగా ఉన్నట్లు వెల్లడైంది.

# పుష్ప-2 విడుదలకు ఏడాది






ఎమోషనల్ పోస్ట్ చేసిన అల్లు అర్జున్

విమల్ థియేటర్‌లో పుష్ప-2 టిక్కెట్ల రగడ

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కథానాయకుడిగా సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన బ్లాక్ బస్టర్ చిత్రం 'పుష్ప: ది రూల్' గతేడాది ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బ్లాక్ బస్టర్‌ను అందుకోవడమే కాకుండా రూ.1800 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. ఈ చిత్రం విడుదలై నేటికి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా మూవీని గుర్తుచేసుకుంటూ అల్లు అర్జున్ సోషల్ మీడియా వేదికగా ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. 'పుష్ప' ఫ్రాంచైజీ తన జీవితంలో ఒక మరువలేని ప్రయాణంగా మిగిలిందని అల్లు అర్జున్ పేర్కొన్నారు.

'పుష్ప' మా జీవితంలో ఐదేళ్ల పాటు సాగిన మరువలేని ప్రయాణంగా నిలిచింది. ఈ చిత్రానికి ప్రేక్షకుల నుంచి లభించిన అపారమైన ప్రేమ, శక్తి, మా కళను మరింత లోతుగా అధ్యయనం చేయడానికి అవసరమైన ధైర్యాన్ని అందించింది. ఈ చిత్రాన్ని ఒక అద్భుతంగా మార్చినందుకు ఈ దేశంలోని ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతి ఒక్కరికీ మేము ఎల్లప్పుడూ కృతజ్ఞులమై ఉంటాము. నా కళాకారులందరితో, సాంకేతిక నిపుణులతో, మొత్తం యూనిట్‌తో, నిర్మాతలు, పంపిణీదారులు మరియు ముఖ్యంగా మా కెప్టెన్ సుకుమార్ గారితో కలిసి ఈ ప్రయాణంలో నడవడం నాకు దక్కిన గొప్ప గౌరవం. ఈ ప్రయాణంలో భాగమైన మీ ప్రతి ఒక్కరికీ నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మరోసారి, హృదయం నిండా కృతజ్ఞతతో ధన్యవాదాలు అంటూ అల్లు అర్జున్ రాసుకోచ్చాడు.

ఇదిలావుంటే బాలానగర్ విమల్ థియేటర్‌లో పుష్ప 2 టికెట్ల రగడ కొనసాగింది. పుష్ప 2 రిలీజ్‌కు ఏడాది పూర్తయిన సందర్భంగా విమల్ థియేటర్‌లో పుష్ప 2 సినిమా వేశారు. ఈ నేపథ్యంలో పలువురు అభిమానులకు టికెట్స్ అందలేదు దీంతో ఫ్యాన్స్ ఆగ్రహానికి గురయ్యారు. టికెట్స్ లేకపోవడంతో ఆగ్రహంతో రెండు వర్గాలకు చెందిన ఫ్యాన్స్ పొట్టుపొట్టు కొట్టుకున్నారు. ఈ ఘర్షణకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.



# జపాన్‌లో బాహుబలి ప్రత్యేక ప్రదర్శన

కార్యక్రమంలో పాల్గొన్న ప్రభాస్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ మరోసారి తన క్రేజ్‌ను విదేశాల్లో నిరూపించాడు. జపాన్‌లో జరిగిన 'బాహుబలి: ది ఎపిక్' ప్రత్యేక ప్రదర్శనకు హాజరైన ప్రభాస్, అక్కడ అభిమానులతో కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా తీసిన ఫోటోలు సోషల్ మీడియాలో ఇప్పుడు దుమ్ము రేపుతున్నాయి. ఈ ఫోటోలలో ప్రభాస్ కనిపించిన కొత్త లుక్ ప్రత్యేక ఆకర్షణగా మారింది. ఇప్పటివరకు చూడని స్టైలిష్ అవతారంలో కనిపించిన డార్లింగ్, జపాన్ అభిమానులను మాత్రమే కాదు, ఇండియన్ సినీ లవర్స్‌ని కూడా షాక్‌కి గురి చేశారు. ప్రభాస్ తాజా లుక్ చూసిన అభిమానులు..

ఈ లుక్ స్పిరిట్‌ది అయి ఉంటుందేమో అని అంటున్నారు. జపాన్ ఫ్యాన్స్‌తో ప్రభాస్ ఆప్యాయంగా మాట్లాడిన వీడియోలు, ఫోటోలు జపనీస్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ల్లో తెగ వైరల్ అవుతున్నాయి. దీంతో మరోసారి 'బాహుబలి' మేనియా కనిపిస్తోంది. ఇటీవల బాహుబలి ది ఎపిక్ చిత్రం ఇండియాలో విడుదలై మంచి టాక్ అందుకుది. బాహుబలి రెండు పార్ట్‌లని ఒక పార్ట్‌గా చేసి బాహుబలి ది ఎపిక్ పేరుతో విడుదల చేశారు. ఇక ఇదిలా ఉంటే ప్రభాస్ ప్రస్తుతం రెండు భారీ పాన్-ఇండియా ప్రాజెక్టుల్లో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. హను రాఘవపూడి దర్శకత్వంలో ఫౌజీ అనే చిత్రం చేస్తున్నాడు. ఈ సినిమా షూటింగ్ చాలా కాలం క్రితమే ప్రారంభమైంది. ఆర్మీ నేపథ్యంతో తెరకెక్కుతున్న ఈ చిత్రం కోసం ప్రభాస్ కొత్త లుక్ ట్రై చేస్తున్నాడనే ప్రచారం వినిపిస్తోంది.మరోవైపు సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో స్పిరిట్ అనే చిత్రం చేస్తున్నాడు. ఈ మూవీ షూటింగ్ ఇటీవలే మొదలైంది. సందీప్ వంగా సినిమా కోసం ప్రభాస్ మరింత రగ్గడ్, ఇ÷-టనెన్స్ లుక్‌లో కనిపిస్తున్నాడా? అంటూ అభిమానులు అనుమానిస్తున్నారు.ప్రభాస్ కొత్త ఫోటోలు షేర్ అయిన కొన్ని గంటల్లోనే వేలాది లైక్స్, రీట్వీట్లతో రచ్చ చేస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న డార్లింగ్ అభిమానులు ఈ లుక్‌ను చూసి మైమరిచిపోతున్నారు.

# అవతార్-3లో వారణాసి స్పెషల్ వీడియో

'వారణాసి' సినిమాను దర్శకధీరుడు రాజమౌళి భారీ స్థాయిలో తెరకెక్కించనున్న విషయం తెలిసిందే. వీరిద్దరి కాంబినేషన్‌లో సినిమా వస్తుందని తెలిసినప్పటినుంచే ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి ఏర్పడింది. తాజాగా దీనికి సంబంధించిన ఓ ఆసక్తికర విషయం హాలీవుడ్‌లోనూ వైరల్ అవుతోంది. అవతార్ 3 సినిమాలోను 'వారణాసి' సర్‌ప్రైజ్ ఉండనున్నట్లు హాలీవుడ్ మీడియా పేర్కొంది. దీంతో ఈ న్యూస్ సోషల్ మీడియాలో షేర్ అవుతోంది.'అవతార్' డైరెక్టర్ జేమ్స్ కామెరూన్ అంటే రాజమౌళికి ఎంత అభిమానమో తెలిసిన విషయమే. సందర్భం వచ్చినప్పుడల్లా జక్కన్న ఆయన గురించి చెబుతూనే ఉంటారు. ఇప్పుడు జేమ్స్ కామెరూన్ దర్శకత్వం వహించిన 'అవతార్ 3' సినిమాలో రాజమౌళి 'వారణాసి' సర్‌ప్రైజ్ ప్లాన్ చేసినట్లు వార్తలు వస్తున్నాయి. డిసెంబర్ 19న 'అవతార్ 3' ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సినిమాలోనే 'వారణాసి'కి సంబంధించిన ప్రత్యేక వీడియోను ప్రదర్శించే ఆలోచన చేస్తున్నట్లు హాలీవుడ్ మీడియా పేర్కొంది. ప్రస్తుతం 'వారణాసి' సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇందులో మహేశ్ రుద్ర పాత్రలో నటిస్తున్నారు. విలన్ పాత్ర కుంభగా పృథ్వీరాజ్ సుకుమారన్ కనిపించనున్నారు. ప్రియాంకా చోప్రా.. మందాకినిగా సందడి చేయనున్నారు.

ఇప్పటికే విడుదలైన వీరి లుక్స్‌కూ విశేష స్పందన దక్కింది.




# ఆర్థిక లావాదేవీలపై అనవసర వార్తల తగదు

## త్వరలోనే అఖండ-2 విడుదల ఉంటుదన్న దగ్గుబాటి



నందమూరి బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో భారీ అంచనాల మధ్య రూపొందిన తాజా చిత్రం 'అఖండ 2' విడుదల వాయిదా పడటం టాలీవుడ్‌లో చర్చనీయాంశమైంది. వాస్తవానికి ఈ చిత్రం డిసెంబర్ 5న విడుదల కావాల్సి ఉండగా.. కొన్ని ఆర్థికపరమైన ఇబ్బందుల కారణంగా వాయిదా పడిన విషయం తెలిసిందే. ఈ వివాదంపై తాజాగా టాలీవుడ్ అగ్ర నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ అయిన సురేష్ బాబు స్పందించారు. 'అఖండ 2' వాయిదాకు గల అసలు కారణాలను బయటపెట్టకుండా అనవసరపు ఊహాగానాలకు తెరదించారు. సైక్ సిద్దార్థ సినిమా కార్యక్రమంలో పాల్గొన్న సురేష్ బాబు 'అఖండ 2' ఇష్యూ గురించి ప్రస్తావిస్తూ.. నేను కూడా ఆ సమస్య గురించి మాట్లాడాటానికే వెళ్లాను. త్వరలోనే 'అఖండ 2' సమస్య పరిష్కారమవుతుంది. అఖండ 2 కి సంబంధించి అన్నీ ఆర్థికపరమైన ఇబ్బందులే అవి బయటకు వెల్లడించకూడదు అని అన్నారు. అలాగే సినిమాకు సంబంధించిన ఆర్థిక వ్యవహారాల గురించి ఎవరి ఇష్టం వచ్చినట్లు వాళ్లు రాస్తున్నారు. ఇది దురదృష్టకరం. ప్రతిఒక్కరూ 'అఖండ 2' రిలీజ్ కాకపోవడానికి ఏవేవో కారణాలు చెబుతున్నారు. అన్ని కోట్లు చెల్లించాలట అని రాస్తున్నారు. అవి అన్నీ అనవసరపు ప్రస్తావనలు అని సురేష్ బాబు స్పష్టం చేశారు. ఆడియన్స్ సినిమా ఎప్పుడు రిలీజ్ అవుతుందా అని ఎదురు చూస్తున్నారు. త్వరలోనే ఈ సమస్య పరిష్కారమై సినిమా విడుదలవుతుంది. అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.



## అఖండ-2కు ఓవర్సీస్ థియేటర్స్ డోర్స్ క్లోజ్

అఖండ 2 రిలీజ్ పై మద్రాస్ కోర్టులో వాదనలు ప్రారంభమయ్యాయి. ఒకవేళ తీర్పు 14 రీల్స్ కు అనుకూలంగా వచ్చినా కూడా అఖండ 2 రిలీజ్ కాకపోవచ్చు. విషయం ఏంటంటే అన్ని సమస్యలను పరిష్కరించుకుని, ఈ సాయంత్రం నాటికి సినిమాను విడుదలకు సిద్ధం చేసినా అది కేవలం ఇండియాలో మాత్రమే చేయగలరు. ఓవర్సీస్ లో అఖండ 2 కు కేటాయించిన థియేటర్స్ ను హాలీవుడ్ మూవీస్ కు కేటాయించారు.చాలా పరిమిత ప్రదేశాలలో కొన్ని సింగిల్ స్క్రీన్ థియేటర్స్ తప్ప బిగ్గెస్ట్ చైన్ థియేటర్స్ ను ఓవర్సీస్ డిస్ట్రిబ్యూటర్లకు ఈ వారం దొరకవు.

ఇప్పటికే అఖండ 2కి కేటాయించిన చాలా షోలు 'జూటోపియా 2' మరియు 'వికెడ్: ఫర్ గుడ్' కేటాయించి బుకింగ్స్ కూడా స్టార్ట్ చేసాయి.

## సైక్ సిద్దార్థ నుంచి సాంగ్ విడుదల

శ్రీనందు హీరోగా నటిస్తూ.. స్వయంగా నిర్మిస్తోన్న చిత్రం 'సైక్ సిద్దార్థ' వరుణ్ రెడ్డి దర్శకత్వంలో రూపొందుతోంది. యామిని భాస్కర్ కథానాయిక. డిసెంబర్ 12న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా ఇందులోని లవ్‌సాంగ్‌ను విడుదల చేశారు. 'ధుమ్ తకుమ్..' అంటూ సాగే ఈ పాటకు కాశర్ల శ్యామ్ లిరిక్స్






## తేరే ఇష్క్ మే తెలుగు ట్రైలర్ విడుదల

కోలీవుడ్ స్టార్ ధనుష్, బాలీవుడ్ హీరోయిన్ కృతి సనన్ జంటగా నటించిన రొమాంటిక్ డ్రామా 'తేరే ఇష్క్ మే'. ఈ చిత్రం నవంబర్ 28న ప్రేక్షకుల ముందుకు వచ్చి బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ అందుకుంది. అయితే ఇదే సినిమాను తెలుగులో అమరకావ్యం పేరుతో విడుదల చేయబోతున్నారు. ఈ సందర్భంగా మూవీ నుంచి తెలుగు ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రబృందం. ఈ సినిమాకు ఆనంద్ ఎల్ రాయ్ దర్శకత్వం వహించగా.. ఏఆర్ రెహమాన్ సంగీతం అందించారు. ఆనంద్ ఎల్ రాయ్, ధనుష్ కాంబినేషన్‌లో 'రాంఝణా', 'అత్రంగి రే' తర్వాత మూడో చిత్రంగా ఈ సినిమా తెరకెక్కింది.

Uttejitha:-Printed,editor,Pablished And owned By M.chandrasek her.46-801u2.Budhawerpeta.kurnool.andrapradesh.pin 518002.printed At Uttejitha -Printers.Kurnool.Ap.cell 9440140418. RNI ApTEEL2008/24570.